Regd.No. H. 634 Andhra Janatha Hyderabad 4 పేజీలు 7 నయాపైసలు

భారత భూభాగంపైన నిర్విరామంగా
పాకిస్తాన్ దళాల కాల్పులు
కరాచీ, ఫిబ్రవరి 10
భారత భూభాగంలోని వార్తకి జిల్లా సరిహద్దు ప్రాంతంపైన పాకిస్తాన్ దళాలు నేడు కూడా కాల్పులు సాగిస్తూనే ఉన్నాయని, ఆత్మరక్షణ కోసం భారతీయ సరిహద్దు రక్షణ దళాలు తిరిగి కాల్పులు జరపక తప్పటం లేదని నేడొక అధికార ప్రకటన వెలువడినది.
గతనాలుగు రోజులలోను వార్తకిజిల్లా పైన పాకిస్తాన్ దళాలు 50 వేలగుండ్ల పైనా పేల్చిఉంటాయని పై వర్గాలు తెలుపుతున్నాయి.

ఆంధ్రజనత

200033

సంపాదకుడు: కె. యస్. సుబ్రహ్మణ్యం

ఆరోగ్యమే మహాభాగ్యము
తాము ఇంత బలహీనతతో బాధపడుచేలా? సౌఖ్యముగా, ఆనందముగా, ఉత్సాహముగా, కాంతివంతముగా నుండి, ఆనందమయ జీవితమును పొంద దలంచినచో, ఫల, పుష్ప రసములతోను, మూలికాసారములతోను తయారైన 'నెర్వొటాన్' ఒక సీసాను వాడండి. సీసా ఖరీదు రు 5-75 మాత్రమే. నూటికి నూరు పాళ్ళు గ్యారంటీ అని ప్రపంచ ఖ్యాతి నొంది వున్నది.
ఇండియన్ మెడిసిన్ హౌస్,
ఫోన్: 818 విజయవాడ-2

సంపుటి 4 హైదరాబాద్, బుధవారం 11-2-1959 సంచిక 217

భూ కమతాల బిల్లుపై ప్రజాభిప్రాయ సేకరణ

ఉభయ శాసన సభల సంయుక్త సంఘం నిర్ణయం

హైదరాబాద్, ఫిబ్రవరి 10

భూ కమతాల బిల్లుపైన వ్యక్తిగతంగాగాని, సంస్థల పక్షానగాని ఎవరైనా తమతమ అభిప్రాయాలను తెలుపుకోదలచుకుంటే ఆ అభిప్రాయాలను మార్చి 1వ తేదీలోగా వినటానికి ఆంధ్రప్రదేశ్ ఉభయ శాసన సభల సంయుక్త సంఘం నిర్ణయించుకున్నది.

జనవరి 24వ తేదీన జరిగిన కమిటీ సమావేశం పై నిర్ణయానికి వచ్చినట్టు సమాచార పౌర సంబంధ శాఖ డైరెక్టర్ నేడొక ప్రకటన చేశారు.

బిల్లుపైన అభిమానం కలవాళ్ళు ఎవరైనాసరే తమ తమ ప్రతినిధుల ద్వారాగాని, మహజర్ల రూపంలో గాని తమ అభిప్రాయాలను మార్చి 1వ తేదీలోగా రాష్ట్ర శాసనసభ కార్యదర్శికి తెలుపుకోవచ్చునని, దాని విషయంలో ప్రత్యేకంగా ఉభయసభల కమిటీతో మాట్లాడదలచిన వారుకూడా పై కార్యదర్శిని కలుసుకోవచ్చునని కూడా ప్రకటనలో ఉన్నది.

ఇండియాకు జపాన్ చెల్లించవలసిన పరిహారాలు

ఉభయ దేశాల మధ్య చర్చలవల్ల పరిష్కారం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10

యుద్ధ కాలానికి ముందు భారత దేశానికి జపాన్ చెల్లించవలసిన పరిహారాల విషయమై గత సంవత్సరం ఏప్రిల్ నెలలో ప్రారంభమైన చర్చల ముగింపుకు సంబంధించి జపాన్ ప్రభుత్వానికి, టోక్యోలోని భారత రాయబారికి మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు నడిచాయి.

చర్చల పర్యవసానంగా జపాన్ ప్రభుత్వం 20.7 లక్షల రూపాయల మేరకు పరిహారాన్ని చెల్లించినది. పై చర్చలు ప్రారంభం కాకముందు జపాన్ భారత దేశానికి ఇదే విషయంలో 15.8 లక్షల రూపాయలను చెల్లించినది.

యుద్ధానికి ముందు భారతదేశంలోని జపాన్ ఆస్తిపాస్తులు కొన్ని యుద్ధ కాలంలో శత్రుదేశపు ఆస్తిగా ప్రభుత్వ పరం చేసుకోనబడినవి గతజూలై నెలలో ఈ విషయమై జరిగిన చర్చల పర్యవసానంగా రెండు కోట్ల రూపాయల విలువగల ఆస్తిపాస్తులు జపాన్‌కు తిరిగి ఇచ్చివేయ బడినవి.

అసభ్యమైన విషయాలు ప్రచురించే పత్రికలపై చర్యలు

మద్రాసులో శాసనం తీసుకు రావటానికి సన్నాహాలు

మద్రాసు, ఫిబ్రవరి 10

జ్ఞానకుమెయిల్ చేసే ఉద్దేశంతో అసభ్యమైన విషయాలు ప్రచురించే వార్తా పత్రికలను, మేగజీన్లను, పుస్తకాలను ప్రచురించేవారిపై గట్టి చర్యలు గైకొనటానికి ప్రభుత్వానికి అధికారమిచ్చున్న బిల్లు ఒకటి సిద్ధపరచ బడుతున్నదని మద్రాసు అసెంబ్లీలో ఆర్థిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు చెప్పారు.

పబ్లిక్ పాఠశాలలో చదివేవారికి విద్యార్థి వేతనాలు

1959 వ సంవత్సరానికి అభ్యర్థుల నిర్ణయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10

పబ్లిక్ పాఠశాలా విద్యార్థులలో యోగ్యులైన వారికి స్కాలరు షిప్పులు ఇచ్చే పథకం క్రింద ఈ సంవత్సరం స్కాలరు షిప్పులు ఇవ్వడానికి 61 మంది అభ్యర్థులను ఎంచుకున్నారని కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ నేడొక పత్రికా ప్రకటనలో తెలియచేసింది.

ఆ ప్రకటనలో ఇంకా ఇలా వుంది: "స్వల్పాదాయ వర్గాలకు చెందిన బాల బాలికలకు పబ్లిక్ పాఠశాలా విద్యా సౌకర్యాలను కల్పించడానికై కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఈ పథకాన్ని 1952 నుంచి అమలు జరుపుతున్నది. ఈ సంవత్సరం ఎంచుకోబడిన 61 మందిలో నూ షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలు, ఇతర వెనకబడ్డ జాతులకు చెందినవారు 17 మంది వున్నారు.

ఈ స్కాలరుషిప్పుల విలువ ఒక్కొక్క సందర్భంలోనూ ఆ యా స్కాలరుషిప్పుదారు తండ్రి లేక సంరక్షకుని మొత్తం ఆదాయాన్ని బట్టి వుంటుంది ఉచితమైన వారికి పాఠశాలా రుసుము, హాస్టలు రుసుములేగాక పాఠశాలకు రాకపోకల ఖర్చులుకూడా చేరి వుంటాయి. అజ్మీర్, అలహాబాదు, బొంబాయి, కలకత్తా, గౌహతీ, హైదరాబాద్, జబల్‌పూర్, జలంధర్, మద్రాసు కేంద్రాల నుంచి ఈ అభ్యర్థులను ఎంచుకున్నారు. హైదరాబాద్, మద్రాసు కేంద్రాల నుంచి ఎంచుకున్న అభ్యర్థుల పేర్లు యీ క్రింద యివ్వబడ్డాయి:

హైదరాబాద్ కేంద్రం: సయ్యద్ జహీరుద్దీన్ (తండ్రి పేరు శ్రీ సయ్యద్ షంసుద్దీన్). జెఫ్రీ థియుడోర్ ఖాన్ (తల్లిపేరు: శ్రీమతి లారా ఇవిలిన్ ఖాన్), హబిబ్ క్వాద్రీ (తండ్రి పేరు శ్రీ అబ్దుల్ అజీజ్ క్వాద్రీ), సాలవోసిద్దికీ (తల్లి పేరు: పహీద్ ఉన్నిసా బీగం) బి.పద్మాని (తండ్రి పేరు: శ్రీ వెంకటనారాయణ)

ఐ. ఎన్. టి. యు. సి. అధ్యక్షుడుగా తిరిగి శ్రీ రామానుజం

డిబ్రూగఢ్, ఫిబ్రవరి 9

ఐ. ఎన్. టి. యు. సి. జాతీయ సమావేశాలు నేడిక్కడ ముగిసిన వెంటనే జరిగిన సర్వసభ్యసమావేశంలో 1959 సంవత్సరానికి శ్రీ జి. రామానుజం అధ్యక్షుడు గాను, శ్రీ ఎస్. ఆర్. వాసవడా ప్రధాన కార్యదర్శి గాను తిరిగి ఎన్నుకోబడినారు.

కార్యవర్గంలోని ఇతర సభ్యులు ఈ విధంగా ఎన్నుకోబడినారు:

ఉపాధ్యక్షులు: మైకేల్ జాన్, శ్రీమతి ఐతిబోస్, శ్రీ కాశీనాథ్ పాండే శ్రీ రామ్‌సింగ్ భాయి వర్మ అర్గనైజింగు కార్యదర్శులుగా శ్రీ వి. కె. నాయర్, శ్రీ ఎమ్. ఎమ్. మెహతా, కోశాధిపతిగా శ్రీ పి. కె. స్వాంత్.

తరుగు ప్రాంతాలకు ఆహారధాన్యాల సప్లై

లోక్‌సభలో మంత్రి శ్రీ జైన్ హామీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10

రబ్బీ పంట పుష్కలంగా పండే అవకాశాలు గలవని రాష్ట్రాల నుంచి వార్తలు వస్తున్నాయనీ, కొత్త పంట రావటంతో దేశ ఆహార పరిస్థితి తృప్తికరంగా మెరుగు పడగలదనీ కేంద్ర ఆహార వ్యవసాయ శాఖల మంత్రి శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ నేడు లోక్‌సభలో ప్రకటించారు.

దేశంలో ఆహార ధాన్యాల ధరలు పెరిగి, సామాన్య ప్రజలు బాధపడుతున్న విషయాన్ని ప్రభుత్వం గమనించాలని 11 మంది సభ్యులు ప్రతిపాదించిన ఒక తీర్మానానికి సమాధానమిచ్చిన సందర్భంలో శ్రీ జైన్ పైవిధంగా ప్రకటించారు.

కొత్త పంట వచ్చేలోగా తరుగు ప్రాంతాలకు అవసరమైన ధాన్యాన్ని ప్రభుత్వం తన నిల్వల నుంచి సప్లై చేయగలదని ఆయన హామీ ఇచ్చారు.

ప్రకృతి శక్తులు కనికరించకుండా గత ఏడు వరి పంట కూడా బాగా పండిందనీ, ఇప్పటికే బియ్యం ధరలు పడిపోయినవనీ ఆయనఅన్నారు గత సప్టెంబరులో 11కి.2 ఉన్న బియ్యం ధరలు నూనె ఇప్పుడు 41.4కు పడిపోయిన విషయం గమనార్హమని కూడా ఆయన అన్నారు.

గోధుమ ధరలను ప్రస్తావించి, గత సంవత్సరం మార్చి నెలాఖరు వరకు గోధుమ ధరలు తగ్గుముఖంలో నే ఉన్నాయనీ, అయితే ఏప్రిల్ నెలలో రబ్బీ పంట నిరుత్సాహకరంగా ఉండటంతో మళ్ళీ ధరలు పెరిగినాయనీ. అప్పటి నుంచి ధరలు హెచ్చు ముఖం పట్టాయనీ ఆయన అన్నారు. మార్కెట్‌లో పిండి మరలు గోధుమ కొనకుండా నిషేధించబడినదనీ, ఇంపోర్టర్ల మార్కెట్‌లో కొంత పిండి తగ్గినదనీ ఆయన అన్నారు. బొంబాయి, కలకత్తా, ఢిల్లీ వంటి ముఖ్య నగరాలలో గోధుమ అవసరాలను కేంద్ర ప్రభుత్వం తీరుస్తున్నదనీ, రాష్ట్రాలకు అవసరమైన గోధుమను కూడా కేంద్రం సప్లై చేస్తున్నదనీ ఆయనఅన్నారు.

ఢిల్లీ రాష్ట్రంలో భూ కమతాలకు గరిష్ఠ పరిమితులు

లోక్ సభలో హోం మంత్రి శ్రీ పంత్ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10

కేంద్రపాలిత ఢిల్లీ రాష్ట్రంలో భూకమతాలకు గరిష్ఠ పరిమితి నిర్ణయించటానికిగాను ప్రభుత్వం త్వరలో ఒక బిల్లును ప్రతిపాదించగలదని నేడు పార్లమెంట్‌లో హోం మంత్రి శ్రీ గోవింద్ వల్లభపంత్ ప్రకటించారు.

ఢిల్లీ భూసంస్కరణల బిల్లుపై ప్రసంగించిన సందర్భంలో శ్రీ పంత్ ఈ విషయం ప్రకటించారు. మూడున్నర గంటల పేపు చర్చ జరిగిన అనంతరం బిల్లు ఆమోదించబడినది. భూకమతాలకు గరిష్ఠ పరిమితి నిర్ణయించబడినందుకు బిల్లుపై జరిగిన చర్చలో కొందరు సభ్యులు విమర్శించారు.

దేశీయ చలన చిత్రాలపై రాజ్య సభలో విమర్శలు

సినిమాటోగ్రాఫ్ చట్టం సవరణ బిల్లుపై చర్చ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10

దేశంలో చలన చిత్రాల ధోరణిపై నేడు రాజ్యసభలో నిశిత విమర్శలు జరిగాయి. ప్రస్తుత చలన చిత్రాలు యువకుల శీల సంపదకు హానికరమని అన్ని వర్గాల వారు అభిప్రాయం ప్రకటించారు.

సినిమాటోగ్రాఫ్ చట్టాన్ని సవరించే నిమిత్తం సమాచార మంత్రి శ్రీ బి. వి. కేస్కర్ ప్రతిపాదించిన ఒక బిల్లుపై చర్చ జరిగిన సందర్భంలో పైవిమర్శలు జరిగాయి. ఫిలిం సెన్సార్ బోర్డ్ ఏర్పాటుకు, సభాసంఘాల నియామకానికి సంబంధించి కొన్ని అంశాలను సేకరించటానికిగాను బిల్లు ఉద్దేశించబడినది.

దేశీయచిత్రాలధోరణి, విదేశ చిత్రాల ప్రదర్శనలను పలువురు సభ్యులు విమర్శించారు. పిల్లల చిత్రాలను, సాంస్కృతిక చిత్రాలను ప్రోత్సాహించాలన్న సూచనను పెక్కుమంది సమర్థించారు

సెన్సార్ బోర్డు సభ్యుల నియామకం విషయంలో అర్హతలను కఠినంగా పాటించాలని కొందరు విజ్ఞప్తి చేశారు.

దేశీయ చలన చిత్రాలలో భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలరూపురేఖలు మారుతున్నవని శ్రీ నల్లముత్తు రామస్వామి [మద్రాసు - కాంగ్రెస్] విమర్శించారు. యువతీ యువకుల శీలం హానికరంగా పరిణమించకుండా విదేశీయ నేర పరిశోధన చిత్రాలు నిషేధించబడాలని డాక్టర్ సీతాపరమానంద్ [కాంగ్రెస్] విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రపతి ప్రసంగంపై రేపు ప్రారంభమయే చర్చ ముగిసిన తర్వాత పై బిల్లుపైచర్చ కొనసాగుతుంది.

సహకార సేద్య విధానాన్ని అనుసరించక తప్పదు

ఉత్పత్తిని పెంచటానికి వేరొక మార్గం లేదని ప్రధాని నెహ్రూ పునరుద్ఘాటన

బావోలీ (ఉత్తరప్రదేశ్), ఫిబ్రవరి 10

అధిక ఆహారోత్పత్తిని సాధించటానికి, దేశం సర్వతోముఖంగా అభివృద్ధిచెంది సిరిసంపదలతో తులతూగేటట్టు చేయటానికి ఘాకమతాలకు గరిష్ఠ పరిమితులు నిర్ణయించటం, సహకార సేద్యాన్ని ఆచరణలో పెట్టటం అత్యవసరమని ప్రధాని శ్రీ నెహ్రూ నేడు ఇక్కడ ఉద్ఘాటించారు.

ఇతర దేశాలలో సహకార సేద్యం సత్ఫలితాలను ఇచ్చినదనీ, భారత దేశంలో కూడా ఇది ఎందుకు విజయవంతం కాదో కారణం కనిపించటం లేదనీ శ్రీ నెహ్రూ అన్నారు.

బావోలీ గ్రామంలో లక్ష మందికి పైగా పాల్గొన్న బ్రహ్మాండమైన బహిరంగ సభలో ప్రసంగించిన సందర్భంలో శ్రీ నెహ్రూ పైవిధంగా అన్నారు.

శ్రీ నెహ్రూ ఇంకా ఇలా అన్నారు: "కర్షకులు అధికంగా ఆహారాన్ని ఉత్పత్తి చేయటానికి శాస్త్ర విజ్ఞానం కొత్తవి ఉపయోగకరమైనవి అయిన పరికరాలను సమకూర్చినది. కమతాల విస్తీర్ణం చిన్నవిగా ఉన్న ఇండియా వంటి దేశంలో సహకార సేద్యానికి పూనుకొననిదే అటువంటి పరికరాలు ఉపయోగపడవు.

"సహకార సేద్యం సైన్యంవంటిది. కలసికట్టుగా పనిచేయటమే సైన్యం లక్షణం. ప్రతిసైనికుడు ఏకాకిగా ఏపనిచేయలేడు. అదేవిధంగా కర్షకులందరూ కలసి పని చేయనిదే కృషి ఫలించదు

"సహకార సేద్యం అంటే, వ్యవసాయ దారుడికి భూమిపై హక్కు పోతుందని కాదు. సహకార సేద్యమంటే మీ భూమిని ఎవరో కాజేస్తారని మీకు ఎవరైనా చెప్పటం జరిగితే వారు మిమ్ము మోసం చేస్తున్నారన్నమాట. సహకార సేద్యమంటే పది చేతులు కలసి ఉత్పత్తిని అధికం చేయటమే.

"బలవంతంగా కర్షకులచే సహకార సేద్యం చేయించాలని ప్రభుత్వం అనుకోవటంలేదు. ప్రజల ఆమోదంతోనే అది జరుగుతుంది.

"ఇది మీకు కొత్తదని నాకు తెలుసు. సహకార సేద్యంవల్ల ఉపయోగాలుమీకు ఒక్కసారిగా తెలియవు. అందువల్లనే కొంతకాలం, సుమారు రెండు మూడు సంవత్సరాలు గడిచిన తర్వాతనే ఈ విధానాన్ని అనుసరించాలని నిశ్చయించాం. ఈలోగా సహకారసేద్య విధానాన్ని స్వయంగాప్రజలుచూసి తెలుసుకునేటట్టు ఏ విధ ప్రాంతాలలో నమూనా సహకార వ్యవసాయ క్షేత్రాలు నెలకొల్పటం సముచితమని నా అభిప్రాయం

"ప్రజలు సహకారసేద్యాన్ని ప్రారంభించే ముందు, మంచి విత్తనాలు, ఎరువులు, మార్కెటింగ్ సౌకర్యాల కోసం చిన్న రకం సహకార సంఘాలను అభివృద్ధి పరచుకోవడం అవసరం. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా, కృత్రిమంగా ధరలు పెరగకుండా ఉండేటందుకు ఇటు ఉత్పత్తిదారుకు, అటు వినియోగదారుకు కూడా ఈ సహకార సంఘాలు లాభదాయకం."

సహకార సంఘాల నిర్వహణ విషయంలో అధికార నిబంధనలను సడలించి ప్రజలు స్వయంగా వాటిని నిర్వహించుకునేటట్టు ప్రోత్సహించటం అవసరమని కూడా ఆయన అన్నారు.

(మిగతా 4వ పేజీలో)

శ్రీ వి. బి. రాజు ఎన్నిక వివాదం

హైకోర్టులో అప్పీలు విచారణ ప్రారంభం

హైదరాబాద్, ఫిబ్రవరి 10

రాష్ట్ర ప్లానింగ్ మంత్రి శ్రీ వి.బి. రాజుగారు ఎన్నికల ట్రిబ్యునల్ తీర్పుపై హైకోర్టులో చేసుకున్న అప్పీలు నిన్న విచారణకు వచ్చినది.

న్యాయమూర్తులు శ్రీ సత్యనారాయణ రాజు, శ్రీ బాసిరెడ్డి గార్లు విచారణ ప్రారంభించారు.

అసఫ్‌నగర్ నియోజక వర్గం ఎన్నికలో ఓడిపోయిన అభ్యర్థి శ్రీ వందేమాతరం రామచంద్రరావు పెట్టుకున్న దరఖాస్తునుపురస్కరించుకుని శ్రీ రాజుగారిఎన్నిక చెల్లనేరదని ట్రిబ్యునల్ లోగడ తీర్పునిచ్చిన విషయం పాఠకులకు విదితమే. ట్రిబ్యునల్ తీర్పుపై రాజుగారు హైకోర్టులో అప్పీలుచేసుకోనటం జరిగినది.

శ్రీ రాజుగారి పక్షాన అడ్వకేట్ జనరల్ శ్రీ డి. నరసరాజు వాదిస్తున్నారు. శ్రీ రామచంద్రరావు పక్షాన శ్రీయుతులు బి. సి. జైన్, సి. పి. సారథి, శివశంకర్, శ్రీమతి వి. రామశేషమ్మగార్లు వాదిస్తున్నారు.

భిలాయ్ కర్మాగారం గురించి ప్రధానికి కృశ్చేవ్ వ్రాసిన లేఖ

లోక్ సభలో ప్రశ్నలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10

భిలాయ్ ఉక్కు కర్మాగారాన్ని గురించి ప్రధాని నెహ్రూకు రష్యా ప్రధాని కృశ్చేవ్ వ్రాసిన లేఖ గురించి లోక్ సభలో ఈ రోజున ప్రశ్నలు వేయబడినవి.

శ్రీమతి రేణు చక్రవర్తి, మరో ఐదుగురు కలిసి వేసినప్రశ్నలో కృశ్చేవ్ ఈ విషయంపై ప్రధానికి లేఖ వ్రాశారా? వ్రాస్తే దానిలో విశేషా లేమిటి? అని ప్రశ్నించారు.

విదేశాంగశాఖ పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ సాదత్ అలీఖాన్ సమాధానమిస్తూ లేఖ వ్రాసినమాట వాస్తవమే నని అన్నారు. భిలాయ్‌లో జరుగుతున్న వివిధ పనులగురించి దానిలో పేర్కొనటం జరిగిందని, పనిని త్వరగా ముగించాలని సలహా ఇవ్వటం కూడా జరిగిందని ఆయన తెలియచేశారు. కృశ్చేవ్ లేఖ అందకముందే ఆయన తర్వాత సూచించిన చర్యలు కొన్ని గైకొన బడినాయని, ఆయన లేఖ వచ్చిన తర్వాత ఈ కర్మాగార నిర్మాణ కార్యక్రమాన్ని నిర్ణీత వ్యవధిలో పూర్తిచేయటానికి ఇదువరకే తాము తీసుకొన్న చర్యలను, ముందుందుకు తీసుకోబోతున్న చర్యలను వివరిస్తూ శ్రీ నెహ్రూ, కృశ్చేవ్‌కు సమాధానం పంపారని సాదత్ అలీ చెప్పారు.

ఇలాటి విషయాలలో ఒక దేశం ప్రధాని మరో దేశం ప్రధానికి సలహాలు ఇవ్వటం సబబేనా అని శ్రీ ఎస్.

(మిగతా 4వ పేజీలో)

విదేశాంగ మంత్రి బాధ్యతల నుంచి డల్లెస్‌కు కొన్నాళ్ళ పాటు సెలవు

ఆరోగ్య కారణాలపై

వాషింగ్‌టన్, ఫిబ్రవరి 9

జాన్ ఫాస్టర్ డల్లెస్ నేటి రాత్రి విదేశాంగ మంత్రిగా తన బాధ్యతలను ఆరోగ్యకారణాలపై "కొన్నాళ్లు" వదులుకొన్నట్టు వైట్‌హౌస్ కార్యాలయం నేడు ప్రకటించినది.

పరీక్షజానికి సంబంధించిన ఆపరేషన్ నిమిత్తం శ్రీ డల్లెస్ రేపు వాల్టర్ రీడ్ మిలటరీ హాస్పటల్‌లో చేరుతున్నారు. విదేశాంగ మంత్రిగా తన బాధ్యతల నుంచి కొన్నాళ్ళు సెలవు తీసుకోవాలన్న నిర్ణయాన్ని డల్లెస్ నిన్న టి దినం ఒక లేఖ ద్వారా ఐసెన్‌హోవర్‌కు తెలియజేశారు. పురీషస్థానం వాచి దాని మూలంగా సంభవించిన రుగ్మతను నిర్మూలించుకోవటానికి కొన్ని వారాల పాటు శారీరకంగా విశ్రాంతి తీసుకోవాలనుకొంటున్నానని కూడా డల్లెస్ ఆ లేఖలో అధ్యక్షునికి తెలియజేశారు పురీషస్థానం (పెద్ద పేగు) వాచి గత డిసెంబర్‌లో డల్లెస్ చాలా బాధపడ్డారు.

డల్లెస్ విజ్ఞప్తిని ఐసన్‌హోవర్ అంగీకరించారు. అంతేగాక తన స్థానే కొన్ని వారాలపాటు తన బాధ్యతలను విదేశాంగశాఖ ఉప కార్యదర్శిగా ఉంటున్న క్రిస్టియన్ హెర్టర్‌కుగాని, ఆర్థికశాఖ ఉప కార్యదర్శి డగ్లస్ డిల్లాన్‌కు గాని అప్పగించాలన్న విజ్ఞప్తినికూడా ఐసన్‌హోవర్ అంగీకరించారు.

అధ్యక్షుడు ఐసన్‌హోవర్ పరిపాలనా కాలంలో తమకు ఇతర కార్యదర్శులకు లేని ఒక సమస్య డల్లెస్ సమస్యలను చేస్తున్న పరిణామాలను గురించి ఆలోచించటానికి అవకాశం ఉంటుందని ఆయన అధ్యక్షునితో అన్నారు.

డల్లెస్ ఈ రోజు ఉదయం ఇక్కడికి తిరిగి వచ్చినప్పుడుఆయన చాలా సంతోషంగాను, ఆరోగ్యవంతం గాను అగుపిస్తున్నారని విలేఖరులు అనటం జరిగింది. కాని డల్లెస్ అప్పుడు తన ఆరోగ్యం విషయమేమీ అనలేదు. ఆపరేషన్ కోసం తాను ఆస్పత్రిలో చేరుతున్నట్టు సూచన కూడా చేయలేదు.

విదేశ శాఖలోని అండర్ సెక్రటరీ శ్రీ హెర్టర్ ప్రస్తుతం 15 రోజుల సెలవుపై వెళ్ళారు గనక, ఆయన వచ్చేవరకు శ్రీ డల్లెస్ విదేశాంగ కార్యదర్శిగా వ్యవహరిస్తారు. శ్రీ హెర్టర్ వచ్చే సోమవారం నాడు తిరిగి వస్తారని తెలుస్తున్నది.

ఆరోగ్యం బాగులేదనే కారణంగా డల్లెస్ పెట్టిన ఈ సెలవు దీర్ఘకాలానికి పొడిగించబడే అవసరం ఉన్నదా అనే విషయంపై ఇక్కడి రాజకీయ పరిశీలకులు అనేక విధాల వూహాగానాలు చేస్తున్నారు.

అధ్యక్షుడు ఐసన్‌హోవర్ పరిపాలనా కాలంలో మిగిలిపోయిన రెండేళ్ళు

(మిగతా 4వ పేజీలో)

న్యూయార్క్ పత్తి

న్యూయార్కు, ఫిబ్రవరి 10

ప్రారంభ ధర	35.40
ముగింపు ధర	35.40

ఢిల్లీలో ఐదవ టెస్ట్ క్రికెట్:

వెస్ట్ ఇండీస్ జట్టుకు 644 పరుగులు

ఇండియా జట్టు రెండవ ఇన్నింగ్ ప్రారంభం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10

ఇక్కడ జరుగుతున్న ఐదవ క్రికెట్ టెస్ట్‌లో వెస్ట్ ఇండీస్ జట్టు ఎనిమిది వికెట్ల నష్టానికి 644 పరుగులుచేసి మొదటి ఇన్నింగ్సును డిక్లేర్ చేసినది.

ఐదవ టెస్ట్ ప్రారంభమై నేటితో నాలుగు రోజులైనది.

మొదటి ఇన్నింగ్స్‌లో ఇండియా జట్టు 415 పరుగులుచేసి అందరూ ఔటయినారు.

వెస్ట్ ఇండీస్ జట్టు డిక్లేర్ చేసిన తర్వాత ఇండియా జట్టు సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించినది. ఆట ముగిసే సమయానికి ఒక వికెట్ నష్టానికి ఇండియా జట్టు 31 పరుగులు చేసినది.

స్కోర్ వివరాలు

వెస్ట్ ఇండీస్ జట్టు (మొదటి ఇన్నింగ్స్):

హంటే:	92
హార్డ్:	128
కన్హాయ్:	40
బుచర్:	71
స్మిత్:	100
సాలమన్ (నాట్ ఔట్):	100
సోబర్స్:	44
అలెగ్జాండర్ (రన్ ఔట్):	25
అట్కిన్సన్:	37
హాల్ (నాట్ ఔట్):	0

ఇండియా జట్టు (సెకండ్ ఇన్నింగ్స్)

పి. రాయ్ (బాటింగ్):	9
కంట్రాక్టర్ (రన్ ఔట్):	4
గైక్వాడ్ (బాటింగ్):	16
ఎక్స్‌ట్రాలు:	2

మూడవ ప్రణాళికలో రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాలు

పరిశీలనకుగాను పదముగ్గురు సభ్యుల సంఘం నియామకం

హైదరాబాద్, ఫిబ్రవరి 10

వచ్చే మూడు పంచవర్ష ప్రణాళికలలో, ముఖ్యంగా మూడవ పంచవర్ష ప్రణాళికలో సహకారం, గిడ్డంగులు, మార్కెటింగ్, సహకార సేద్యం వంటి అభివృద్ధి పద్ధులకు సంబంధించి కార్యక్రమాలను రూపొందించే నిమిత్తం పరిశీలనలు జరపటానికిగాను రాష్ట్ర ప్రభుత్వం 13 మంది సభ్యులతో ఒక పరిశీలక బృందాన్ని నియమించినది.

పై వరగతి వస్తువులపైన కార్యక్రమాన్ని సమగ్రంగా రూపొందించటానికి, అందుకు సంబంధించిన సాంకేతిక విషయాలను పరిశీలించటానికి ఈ బృందం [illegible] కార్యక్రమాలకు అవసరమైన ఆర్థిక విషయాలను, అందుకు అవసరమైన సాధన సంపత్తిని సూచించి [illegible] బృందం నివేదించగలదు.

[illegible], ఫిబ్రవరి 10

విమానాశ్రయం ప్రక్కన ఇక్కడి తీయాసు తోటలో ఒక విమానం కూలిపోయిందని, అందులో ఉన్న [illegible] మరణించారని తెలుస్తున్నది.

వేంకటేశ్వరఆయుర్వేదనిలయము
చింతలూరు
నిలమూరు పోస్టు. తూర్పుగోదావరి జిల్లా
ప్రశస్తమైన ఆయుర్వేదౌషధములు లభించును.
ఆంధ్రదేశమందలిముఖ్యపట్టణములలో 38 బ్రాంచీలు కలవు
హైదరాబాద్ బ్రాంచ్: 712 సెంట్రల్ బ్యాంక్ బిల్డింగ్స్

విశ్వావసు నామ సంవత్సరం
బుధవారం, ఫిబ్రవరి 11, 1959
మాఘ శుద్ధ చవితి
చవితి రా॥ 3–28
ఉ. భా. రా॥ 2–30
వర్జ్యం ఉ॥ 11–00 మొ॥ 12–48కు

ఆంధ్రజనత

టెలిఫోన్ నెంబర్లు
సంపాదక వర్గం: 4402
మేనేజ్‌మెంట్: 4950

బుధవారం, ఫిబ్రవరి 11, 1959

చేనేత వస్త్రాలు

చేనేత పరిశ్రమకు చెడ్డ రోజులు పోయాయి.

పునరుద్ధరణ దశలో ఎదురయే అరిష్టాలు, అవరోధాలన్నీ దాటి పరిశ్రమ ఒక విధంగా-గత ఐదేళ్ల నాటి పరిస్థితితో పోల్చి చూస్తే-ఇంచు మించు దారిలో పడిందనే చెప్పాలి.

భారత చేనేత వస్త్రాలు ఒకప్పుడు ప్రపంచ ప్రఖ్యాతి వహించాయి. ప్రస్తుతం అంతటి ఉచ్ఛస్థితి లేకపోయినా తిరిగి మళ్ళీ ఆస్వర్ణయుగంత్వరలోనే ప్రారంభ మౌతుందనటంలో ఎంతమాత్రం సందేహం లేదు. దేశ సరిహద్దులు దాటి మన చేనేత వస్త్రాలు ఇప్పుడిప్పుడే ఇతర దేశాలలో అడుగు పెడుతున్నాయి. ప్రత్యేకించి అమెరికాలో వాటి పట్ల చాలా మోజు ఎక్కువయిందనివినికిడి. భారత చేనేత వస్త్రాల ఖ్యాతి తిరిగిఖండాంతర వ్యాప్తం కావటానికి ఇది చాలా శుభకరమైన నాంది.

మనిషి స్వహస్తాలతో చేసిన వస్తువుకీ, యంత్రం చేసిన వస్తువుకీ తేడా కేవలం అది తయారైన సన్నివేశంలోనే కాక, దాని వెనుక ఉన్న జీవకళలోనే బోలెడంత తేడా ఉన్నది. చేనేతవస్త్రాల వెనుక సజీవమైన ఒక ప్రాణి హృదయ స్పందనాన్ని స్పష్టంగా మనం వినవచ్చు. తనని, తన కుటుంబాన్ని పోషించుకునే నిమిత్తం ఒక కళాకారుడు అనుభవించే హృదయాన్నా స్పష్టంగా మనం వినవచ్చు. మిల్లు వస్త్రాల వెనుక ఇటువంటి సజీవమైన సన్నివేశం ఏదీ మనకి కనిపించదు. అచేతనమైన యంత్రారణ్యం తప్ప, లాభాలకోసం వేటాడే కృత్రిమ మానవ సమూహం తప్ప నిజమైన మనిషి ఊపిరిగాని, ఆకలి నుంచి ఉద్భవించిన కళా విపంచిగాని అక్కడ ఎంత మాత్రం మనకు వినపడదు.

చేనేత వస్త్రాలలో ఉన్న ప్రత్యేకత అదే. పరాయి ప్రభువుల కాలంలో ఇంచుమించు చనిపోయి, తిరిగి ఇటీవలనే ఊపిరిపోసుకొన్న చేనేతపరిశ్రమ అనతి కాలంలోనే తన కాళ్లు నిలద్రొక్కుకొన గలిగిందంటే దాని వెనుక ఉన్న అప్రతిహతమైన జీవశక్తి, ఆకలి నుంచి ఉద్భవించే కళాసంపత్తి ప్రధాన కారణమని చెప్పాలి.

దిగ్విజయమైన ఈ రెండవ మహాప్రస్థానానికి చిహ్నంగా దేశంలో గత ఆరేళ్ల నుంచి చేనేత వారోత్సవాలు జరుపబడుతున్నాయి. ఫిబ్రవరి 7 వ తేదీ నుంచి ఈయేడాది కూడా ప్రారంభమైనాయి.

చేనేత పరిశ్రమ ఇంతవరకు సాధించిన అభ్యుదయాన్ని సమీక్షించుకోవటంలో ఎంతు, పరిశ్రమ ఎదుర్కొంటున్న ఇబ్బందులను, వాటిని పరిష్కరించటానికి చేపట్టవలసిన మార్గాలను గూర్చి మాట్లాడటం ఈ ఉత్సవాల సమయంలో పరిపాటి.

చేనేత పరిశ్రమను, వస్త్రాల గొప్పతనాన్ని విడిచి వాస్తవిక విషయాలు మాట్లాడుకోవాలంటే, ప్రస్తుతం దాన్ని ఎదుర్కొంటున్నవి రెండే రెండు ప్రధాన సమస్యలు: ఒకటి పెట్టుబడి లోపం, రెండవది మార్కెట్ లోపం. మొదటిని పరిష్కరించటానికి ప్రభుత్వం మరింత ఎక్కువ సహాయాన్ని అందజేయాలని ఉత్సవాల సమయంలో వివిధ కేంద్ర సంఘాల నుంచి విజ్ఞప్తులు వస్తూంటాయి. హైదరాబాద్ కేంద్ర చేనేత సంఘం అధ్యక్షులు శ్రీకొండా లక్ష్మణ్ గారు తెలంగాణాలో చేనేత పరిశ్రమ ఇబ్బందులకు సంబంధించి ముఖ్యంగా పై రెండు సమస్యలనే పేర్కొన్నారు. పరిశ్రమ స్థితిని చక్కబరిచేటట్టు చేయవలసినదిగా కేంద్రంపై ఒత్తిడి తీసుకు రావాలని ముఖ్యమంత్రికి ఆయన విజ్ఞప్తి చేశారు. ఉత్సవాల సమయంలో ఇచ్చే హెచ్చు రిబేటును శాశ్వతంగా ఉంచాలని కూడా మరో విజ్ఞప్తి. చేనేత పరిశ్రమ ప్రస్తుత దశలో ఈ సహాయాలన్నీ అవసరమే. అయితే నిత్యం ప్రభుత్వ సహాయం మీదనే ఆధార పడటం అనే లక్షణం మట్టుకు వాంఛనీయం కాదు.

ఏ పరిశ్రమనైనా ప్రజలే పోషించాలి. సరుకు నదరుగా ఉండి మార్కెట్‌లో అది ప్రవేశిస్తే ప్రజలు దాన్ని ఊరికే పోనివ్వరు. చేనేత వస్త్రాలలో నదరుగా ఉండటం అనే లక్షణం చాలా ఉన్నప్పటికీ ధరలు మట్టుకు సామాన్య ప్రజల అందుబాటులో లేవు. చేనేత పారిశ్రామికులు ఈ సమస్యను కనుక పరిష్కరించుకోగలిగినట్టయితే మార్కెట్‌లో వారు శాశ్వతంగా పాగా వేసినట్టే.

సహకారవ్యవసాయం విషయంలో బలవంతం జరగదు
ప్రధాని హామీ ఇచ్చినందుకు శ్రీ కె. ఎమ్. మున్షీ హర్షం

అహమదాబాద్, ఫిబ్రవరి 8

సహకార వ్యవసాయం సంఘాలలో చేరాలని ఎవ్వరినీ బలవంతం చేయటం జరగదని ప్రధాని నెహ్రూ, ప్లానింగ్ కమిషన్ సభ్యుడు శ్రీ మన్నారాయణ హామీ ఇచ్చినందుకు శ్రీ కె. ఎమ్. మున్షీ నేడు హర్షాన్ని ప్రకటించారు. (శ్రీ కె ఎమ్. మున్షీ, శ్రీ రాజగోపాలాచారి సహకార వ్యవసాయాన్ని వ్యతిరేకిస్తూ ఉద్యమం లేవదీసినసంగతి పాఠకులకు విదితమే.)

శ్రీ మున్షీ ఇలాఅన్నారు: "భూ సంస్కరణలవల్ల ఉత్పత్తి పెరగాలంటే మధ్యదళారీలను తొలగించటం, బంజరు భూములను సాగులోకితీసుకొనిరావటం, కర్షకునికి ఆయనభూమిని స్వాధీన పరచుకొనటం జరగదని హామీ ఇవ్వటం, మైనర్ ఇరిగేషన్ పథకాలను వృద్ధి పరచటం, గ్రామీణ ప్రాంతాలన్నిటికి సహకారపరపతి సౌకర్యాలు కల్పించటం ముఖ్యం. మనం ఈసమస్యలలో దేనినీ కూడా ఇంతవరకు ముట్టనైనాలేదు. వాటిని పరిష్కరించటం ద్వితీయ తృతీయ పంచవర్ష ప్రణాళికలలోకూడా సాధ్యమయ్యేట్టులేదు. సైద్ధాంతిక నినాదాలను నేనునిజంగా వ్యతిరేకిస్తున్నాను. వాటివల్ల తక్షణ ఆహార సమస్యలు పరిష్కారం కాకపోవటమేకాక ఉభయ పక్షాలమధ్య విభేదాలను కల్పించి నిరంతర సుఖశాన్తికి దారితీసే ప్రమాదమున్నది."

పూరి, ఫిబ్రవరి 9

జన్మతః హిందువులు కాక తర్వాత హిందూమతాన్ని స్వీకరించినవారికి ప్రత్యేకం—వారు భారతీయులేనా కాదా అనే వివాదం లేకుండా — దేవాలయంలో ప్రవేశం ఇవ్వటానికి పురీ జగన్నాథ ఆలయాధికారులు నిర్ణయించారు.

[illegible]

సగీ పేరిట వీధి
బొంబాయి కార్పొరేషన్‌లో రభస

బొంబాయి, ఫిబ్రవరి 9

బొంబాయి నగరంలోని ఒక వీధికి హంగేరి నాయకుడు ఇమ్రీనగీ పేరు పెట్టాలని లోగడ ప్రతిపాదించబడిన ఒక తీర్మానంపై మేయర్ శ్రీ మిరాజ్‌కర్ దర్పలు జరపటాన్ని నిరాకరించటం అన్యాయం, చట్టవిరుద్ధమని నేడు ప్రతిపాదించబడిన మరొక తీర్మానాన్ని కార్పొరేషన్ సభ్యులు తోసివేశారు.

ప్రతికూలంగా 55 ఓట్లు, అనుకూలంగా 54 ఓట్లు వచ్చి తీర్మానం ఓడిపోయినది.

ఒక వీధికి ప్రస్తుతం ఉన్న పేరు మార్చి దాని స్థానే ఇమ్రీనగీ పేరు తగిలించాలన్న అసలు తీర్మానాన్ని (ప్రవేశపెట్టినవారు శ్రీ వి. కె. క్రిష్ణమేనన్ బెర్హామ్, స్వతంత్ర సభ్యుడు) కార్పొరేషన్ విధానానికి (భారతదేశం అనుసరిస్తున్న విధానానికి కూడా) వ్యతిరేకంగా ఉన్నదన్న కారణంపై మేయర్ శ్రీ మిరాజ్‌కర్ దానికి తోసివేశారు.

అయితే ప్రతిపాదకుడు లేవనెత్తిన ఒక అభ్యంతరాన్ని పురస్కరించుకొని కార్పొరేషన్ సభ్యులు (ఈ మధ్యనే తర్వాత మరోసమావేశంలో) సదరు తీర్మానంపై కొంతసేపు చర్చ జరపటం జరిగినదిగాని కార్పొరేషన్ విధానానికి అది వ్యతిరేకంగా అని మేయర్ రూలింగ్ ఇవ్వటంతో సదరు కర్మకాండ మధ్యలో నిలిపివేయబడెను.

నేటి ఓటింగ్ అనంతరం మేయర్ శ్రీ మిరాజ్‌కర్ తన ప్రసంగంలో కాంగ్రెస్ ప్రతిపక్ష నాయకుడు తనపై లేవనెత్తిన (అటువంటి రూలింగు ఇచ్చినందుకు) అభ్యంతరాలన్నిటినీ ఖండించారు. "హంగేరి స్వాతంత్ర్యాన్ని అణచివేయటానికి పూనుకున్న ఒక విదేశ ప్రభుత్వాన్ని బలపర్చటానికే" అటువంటి రూలింగు ఇచ్చినట్టు ప్రతిపక్ష నాయకుడు చేసిన ఆరోపణలో ఎంత

(మిగతా 4వ పేజీలో)

మద్రాస్ వెటర్‌నరీ కాలేజీలో ఆంధ్రకు సీట్ల ప్రత్యేకింపు
రద్దుచేయాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి

మద్రాసు, ఫిబ్రవరి 9

మద్రాసు వెటర్‌నరీ కాలేజీలో ఆంధ్రప్రదేశ్‌కు 25 సీట్లు ప్రత్యేకించే పద్ధతిని రద్దుచేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్టు అసెంబ్లీలో హోం మంత్రి శ్రీ భక్తవత్సలం నేడు తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం సమాధానం కోసం ఎదురు చూస్తున్నామని కూడా ఆయన అన్నారు.

కేరళ, మైసూర్ రాష్ట్రాలకుకూడా మద్రాసు వెటర్‌నరీ కాలేజీలో వరుసగా రెండు, ఐదు స్థానాలు ప్రత్యేకించి ఉన్నాయి. వాటిని రద్దుచేసే ప్రయత్నం కూడా చేస్తామని ఆయన అన్నారు.

మద్రాస్ వెటర్‌నరీకాలేజీలో పోస్టుగ్రాడ్యుయేటు కోర్సులో 18 మంది విద్యార్థులున్నారని మంత్రి తెలిపారు. వీరిలో ఐదుగురు ఆంధ్రప్రదేశ్ వారు. కేరళ, మైసూర్, బిహార్, ఒరిస్సా రాష్ట్రాలకు చెందినవారు నల్గురు ఉన్నారని ఆయన చెప్పారు. ఇది ప్రాంతీయ కళాశాల గనక ఇతరులకు ప్రవేశమివ్వకుండా ఉండటం సాధ్యంకాదని ఆయన అన్నారు.

రాష్ట్రంలో ప్రాజెక్టులకు అమెరికా పెట్టుబడి సహాయం
రాయదారి బంకర్‌కు ముఖ్యమంత్రి సూచన

హైదరాబాద్, ఫిబ్రవరి 9

హైదరాబాద్‌లో మూడురోజులు పర్యటించనున్న వచ్చిన అమెరికా రాయదారి ఎగ్రీకల్చర్ బంకర్ నిన్నటి దినం ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డి గారిని, ఆయన సమాచార మంత్రిని కలుసుకొని రాష్ట్రంలో ప్రస్తుతం నిర్మించబడుతున్న ప్రాజెక్టులను గూర్చి, వాటి పురోగతి గూర్చి లాంఛనంగా చర్చలు జరిపారు.

నిజామ్‌లో ఉన్న నాగార్జునసాగర్ ప్రాజెక్టు, నగిలేరు ప్రాజెక్టు, మొదలయిన వాటితోపాటు నిజాం షుగర్స్ అనుకొంటున్న గోదావరిపై పోచంపాడువద్ద ప్రాజెక్టు, కృష్ణానదిపై శ్రీశైలంవద్ద ప్రాజెక్టు మొదలయిన వాటిపై అమెరికా పెట్టుబడిని గూర్చి కూడా వారు చర్చలు జరిపినట్టు తెలియవచ్చినది.

గోధుమ అమ్మకాలవల్ల వచ్చే నిధులలోనుండి కొంత భాగాన్ని రాష్ట్రంలో ప్రాజెక్టులపై పెట్టుబడిగా పెట్టాలని ప్రతిపాదించవలసినదిగా ముఖ్యమంత్రి [illegible] తెలుస్తున్నది.

[illegible]

హైదరాబాద్ రేడియో కేంద్రం పుట్టు పూర్వోత్తరాలు

ప్రస్తుతమానవుడుగంలో రేడియో ప్రసారాలు మానవ మనోవికాసానికి, విజ్ఞానానికి ఎంతో అవసరం. ప్రపంచంలోని అభివృద్ధిచెందిన దేశాలన్నిటా రేడియో ప్రసారాలు అత్యావశ్యకరంగా పురోగమిస్తున్నాయి. భారత దేశం స్వాతంత్ర్యం పొందినాక రేడియో ప్రసారాల్లో ఎంతో మార్పు వచ్చింది.

దేశమంతటితోపాటు హైదరాబాదులోనూ రేడియో ప్రసారాల్లో చాలా మార్పులు వచ్చాయి. అసలు హైదరాబాదులో 1933 నుంచే రేడియో ప్రసారాలు వున్నాయి. అయితే అప్పుడు పవర్ హైదరాబాదు సంస్థల చేతిలో వుండేవి. కాని 1935 లో నాటప్రభుత్వం రేడియోను హస్తగతం చేసుకుని దక్కన్ రేడియోఅని నామకరణం చేశారు. 1950 లో ఈ దక్కన్ రేడియో ఆలిండియా రేడియోతో సంలీనంచేయబడింది అప్పటికి 4/5 కిలోవాట్లమీడియం వేవ్ ప్రసారయంత్రంమాత్రమే నరూర్‌నగర్ లోవుండేది. స్టూడియోస్ ఒక అద్దె ఇంట్లో ఏర్పాటు చేయబడ్డాయి. ఇతర స్టేషన్‌లనుండి కార్యక్రమాలను రిసీవ్ చేయడానికి అప్పుడు ఎట్టిఏర్పాట్లూ లేవు.

ఆలిండియా రేడియోతో సంలీనంచేయబడినాకనరూర్‌నగర్‌లో విక్టోరియా అనాథ శరణాలయానికి ఎదురుగా సరికొత్త యంత్రాలతో కూడుకున్న రిసీవింగు సెంటర్ నెలకొల్పబడింది. ఈ యంత్రాలు కొలంబో ప్రణాళిక క్రింద లభించాయి. ఈ రిసీవింగ్ కేంద్రం 1958 అక్టోబర్ 16 వ తేదీనుంచి పని ప్రారంభించింది. అప్పటినుండి ఢిల్లీనుండి వార్తలు, ఇతర కేంద్రాల నుండి వివిధ కార్యక్రమాలను ప్రసారం చేయడంలో చాలా సౌకర్యం ఏర్పడింది.

పాత ప్రసార యంత్రం బదులు కొత్తగా 5 కిలోవాట్ల ప్రసారయంత్రం నెలకొల్పబడింది. ఇది 1957 డిసెంబరు మొదటి తేదీనుంచి పని ప్రారంభించింది. ఇది పూర్వపు ప్రసార యంత్రం కంటే బలమైనది.

ఇదిగాక 10 కిలోవాట్ల షార్టువేవ్ ప్రసారయంత్రం ఒకటి స్థాపించబడింది ఇది సరికొత్త ప్రసార యంత్రం. ఈ యంత్రం కూడా కొలంబో ప్రణాళిక క్రింద లభించింది. ఈ షార్టువేవ్ యంత్రం 1958 జూలై 16వ తేదీనుంచి పని ప్రారంభించింది. రాష్ట్రపతి దీనికి ప్రారంభోత్సవం చేశారు. ఈ యంత్రం ద్వారా ప్రసారమయ్యే కార్యక్రమాలు ఆంధ్రప్రదేశ్ అంతటా వినిపిస్తాయి.

అద్దె ఇంటిలో ఉన్న స్టూడియోలను రద్దుచేసి ఆంధ్ర ప్రదేశ్ శాసనసభా భవనానికి ఎదురుగా వున్న రాక్‌లాండ్స్ భవనంలో కొత్త స్టూడియోలు నిర్మించబడినవి. ఈ కొత్త స్టూడియోలు నూతన పద్ధతులపై నిర్మించబడినవి. ఈ కొత్త స్టూడియోలలోనుండి ఒకేసారి రెండు భిన్న కార్యక్రమాలను ప్రసారం చేయవచ్చు. రెండు భిన్న కార్యక్రమాలను వినవచ్చు. ఈ స్టూడియోలలో డ్రామా కంట్రోల్ ముఖ్యమైనది. ఇక్కడ నాటక కార్యక్రమ నిర్వాహకుడు నాటకం, సంగీతం, నాటకంలోనికి కావలసిన వివిధ ధ్వనులను, ప్రతిధ్వనులను సమ్మేళన పరచడానికి చక్కని అవకాశాలు ఉన్నాయి. కొత్త స్టూడియోలలో టేపుమేదను, డిస్కులమేదను కార్యక్రమాలను రికార్డు చేయడానికి, వాటిని ప్రసారం చేయడానికి సరికొత్త సౌకర్యాలు ఉన్నాయి. ఈ స్టూడియోలన్నీ ఎయిర్ కండిషన్ చేయబడ్డాయి. ప్రస్తుతం రెండు సంగీత స్టూడియోలు, ఒక ప్రసంగ కార్యక్రమాల స్టూడియో, ఒక నాటకాలస్టూడియో, ఒక గ్రామోఫోన్ స్టూడియో పనిచేస్తున్నాయి. 1959 మే నెల 10 వ తేదీనుంచి కార్యక్రమాలు ఈ కొత్త స్టూడియోనుండి ప్రసారమవుతున్నాయి.

ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రంలోని అధికారులు, ఉద్యోగులు

ఇప్పుడు ఆకాశవాణి హైదరాబాదు కేంద్రంలో ఒక స్టేషన్ డైరెక్టరు, ఒక అసిస్టంట్ స్టేషన్ డైరెక్టరు వున్నారు వీరికి సహకరించుగా ప్రోగ్రాం ఎగ్జిక్యూటివ్‌లు, ఇంటర్వ్యూయర్లు, ప్రోగ్రాం సెక్రటరీలు ఉన్నారు.

ఇటీవల ప్రొడక్షన్ యూనిట్ల నిర్మాణం జరిగిన తరువాత వివిధ కార్యక్రమాలు యూనిట్లవారీగా విభజించబడినవి. ప్రతి యూనిట్‌లో ప్రొడ్యూసరు లేదా అసిస్టెంట్ ప్రొడ్యూసరు, ప్రోగ్రాం ఎగ్జిక్యూటివ్, ప్రోగ్రాం సెక్రటరీ ఉంటారు.

ఎనౌన్సర్లు, వ్యాసరచయితలు, గాయకులు, సంగీత విదాంసులు, ఈ ప్రొడ్యూసర్లకు వివిధ కార్యక్రమాల్లో సహకరిస్తుంటారు.

కార్యక్రమ విశేషాలు

ఆకాశవాణి నిలయం నుంచి ప్రసారమయ్యే కార్యక్రమాలలో ఇటీవల అనేక మార్పులు చేయబడినవి. ఇవి ఈ క్రమాల అభివృద్ధి సాధించేందుకు సూచిస్తాయి.

సంగీత కార్యక్రమాలలో సంగీత భావన అనే ప్రత్యేక కార్యక్రమం పెట్టబడింది శాస్త్రీయ సంగీతానికి బహుళ ప్రచారం కలిగించాలనే ఉద్దేశ్యంతో హిందూస్తానీ, కర్ణాటక శాస్త్రీయ సంగీత కచ్చేరీలను అవ్వోనింప బడిన పద్దల సమక్షంలో ఏర్పాటు చేయడం జరుగుతున్నది.

సంస్కృత కార్యక్రమాలు మందారిని అన్న శీర్షికను ప్రసారం చేస్తున్నాం గ్రామస్థుల కార్యక్రమాలు రోజూ సాయంత్రం 6–15 నుంచి 7-00 గం. ల వరకు 7.15 నుండి 8. గం. ల వరకు ప్రసారమవుతాయి. నాటకాలకు, పిల్లల కార్యక్రమాలకు, స్త్రీల కార్యక్రమాలకు ఇదివరకు కంటే ఎక్కువ సమయం ఇవ్వబడుతున్నది.

ఇదిగాగ 1958 అక్టోబరు 5 వ తేదీ నుండి నగరవాడిఅనే పేరుతో హైదరాబాదు, సికిందరాబాదు ప్రాంతాలకోసం ప్రత్యేక కార్యక్రమం ప్రసారం చేస్తూన్నాం. ఈ కార్యక్రమం ప్రతివారం శని, ఆదివారాలలో హైదరాబాదు "ఏ" నుండి సాయంత్రం 6. 15 నుండి 7.00 వరకు వినవచ్చును. ఈ కార్యక్రమంలో లలిత సంగీతం, ఫిల్మురికార్డు, నాటికలు, కథానికలు, స్వీయ కవితా పఠనం, వాక్చిత్రాలు, పరిచయ సంభాషణలు, వార్తాచిత్రాలు మున్నగునవి వుంటాయి.

1959 జనవరి మొదటి తేదీనుండి పారిశ్రామిక కార్మికులకోసం ప్రత్యేక కార్యక్రమం ఆదివారం మినహా ప్రతి రోజు మధ్యాహ్నం 1.00 నుండి 1-30 వరకు 30 నిమిషాలపాటు ప్రసారం చేస్తున్నాం. ఇందులో కార్మికులకు విజ్ఞానాన్నీ, వినోదాన్నీ చేకూర్చే అంశాలుంటాయి. కార్మిక సంక్షేమానికి సంబంధించిన ప్రసంగాలు, వివిధ పారిశ్రామిక సంస్థలలోను, కర్మాగారాలలోను పనిచేసే కార్మికులతో పరిచయాలు, నాటికలు, పాటలు, దేశంలో పారిశ్రామిక ప్రగతిని సూచించేవార్తలు యీ కార్యక్రమాల్లో వింటారు.

తెలుగులోనే గాక హైదరాబాదు కేంద్రం నుంచి హిందీ, ఉరుదూ, మరాఠీ, కన్నడ భాషలో గూడా కార్యక్రమాలు ఇదివరకంటే హెచ్చుగా ప్రసారమవుతున్నాయి.

షార్టువేవ్ ప్రసారయంత్రం వచ్చిన పుటినుంచి దేశంలో మా శ్రోతలసంఖ్య పెరిగింది. కారణం ఈ యంత్రం ప్రసారంచేసే కార్యక్రమాలు సుదూర ప్రాంతాలకు కూడా చక్కగా వినపడుతుంటే. భిలాయ్, బొంబాయి, జంషెడ్‌పూర్, కోలార్, పుదుచ్చేరి, పూరి మున్నగు ప్రాంతాలనుంచి గూడా మా శ్రోతలు తమ అభినందనాలను తెలియజేస్తూ లేఖలు వ్రాస్తున్నారు.

ప్రజలకు చవకబారు కార్యక్రమాలను అందించి, తాత్కాలికంగాసంతోషపరచడంగాక, మన దేశపు ప్రాచీన సంస్కృతికి ఆధారాలైన శాస్త్రీయ సంగీత, సాహిత్యాలను ప్రజలకు రుచి చూపించి వారి మనో వికాసానికి ఇతోధికంగా తోడ్పడాలనే ఉత్తమాదర్శంతో ఆకాశవాణి హైద్రాబాద్ కేంద్రం శాయశక్తులా కృషి చేస్తున్నది. ఈకృషి ఫలించాలంటే అందరి సహకారం అవసరం.

మెదక్ జిల్లా జాగీరు గ్రామాల్లో అక్రమ పన్ను వసూళ్ళు
నిలిపివేయ బడగలవని రెవెన్యూమంత్రి హామీ

మెదక్, ఫిబ్రవరి 9

మెదక్ జిల్లాలోని జాగీరు గ్రామాలలో జాగీరు కాలమునాటి బకాయిలను ప్రస్తుతము ప్రభుత్వోద్యోగులు నిలదీయడం రాహిత్యంగా వసూలు చేయుచున్నారు. ఈ బకాయిలు జాగీర్దార్లు తమ జాగీరుకాలంలో ప్రజలపై అన్యాయంగా రుద్దుడినవి. నిరాధారములైనవి. రికార్డులలో వాటికి ఎటువంటి రుజువులేదు.

జిల్లాలో జరుగుచున్న ఈ గుర్తులను గూర్చి శ్రీ ఆర్. నరసింహారెడ్డి (ఎం. ఎల్. ఎ) గారు రాష్ట్ర రెవెన్యూమంత్రి శ్రీ కళా వెంకటరావుగారి వద్దకెళ్ళి జరుగుచున్న అన్యాయాన్ని వివరించారు. మంత్రిగారు రికార్డులలోలేని నిరాధారములైన బకాయిలను మాఫీ చేయించగలమని; ఇలాంటిబకాయిలను వసూళ్లలో జరుగుచున్న వత్తిడిని మానుటకు తక్షణము తగిలచర్య గైకొనగలమని హామీఇచ్చారు.

అబాలాం, ఫిబ్రవరి 9

మానవ సేవకే తమ కార్యక్రమాలు అంకితం చేయబడి ఉన్నంతసేపు భారత దేశంలోని క్రిస్టియన్ మత ప్రచారకులు ఏమాత్రమూ భయపడవలసిన అవసరం లేదని పంజాబ్ గవర్నర్ శ్రీ ఎస్. పి. గాడ్గిల్ నిన్నటిరోజున ఇక్కడ ఉద్ఘాటించారు.

ఇండియా మోకాని మ్యూజియంలో మిషన్ సర్వీస్ స్వర్ణోత్సవ సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ గాడిల్ ఏ విధంగా మత ప్రచారకులను హెచ్చరించటం జరిగింది.

మతప్రచారకులు సేవాభావ సేవను ప్రజలు అభినందించటమే కాకుండా, ప్రభుత్వం గుర్తించటంకూడా జరుగుతుందని శ్రీ గాడ్గిల్ తెలియజేశారు.

బెర్లిన్ సమస్యపై యుద్ధం
అటువంటి సాహసానికి పశ్చిమ రాజ్యాలు సిద్ధమే అని డల్లెస్

వాషింగ్‌టన్, ఫిబ్రవరి 8

పశ్చిమ జర్మనీనుంచి బైటికి వెళ్ళవేయ బడడంకంటె సోవియట్ యూనియన్‌తో యుద్ధానికి దిగటమే ఉత్తమం అన్న విషయంలో పశ్చిమ, మిత్రరాజ్యాలమధ్య పూర్తి అంగీకారం ఉన్నదని అమెరికా విదేశాంగమంత్రి డల్లెస్ ఈమధ్య (లండన్ వెళ్ళటానికి ముందు) విదేశ వ్యవహారాలకు సంబంధించిన సెనేట్ కమిటీలో అన్నట్టు నేడు ఒక ప్రకటనలో వెల్లడించబడినది. బెర్లిన్‌లో తాము ఆక్రమించుకొన్న భాగాన్ని మార్పు జర్మనీకి అప్పగించటం మూలంగా (బాంబులువేసి వంతెనలను తొలగించటం, భూమార్గాలను అవరోధించటం, పశ్చిమ బెర్లిన్‌లో విమానాల ద్వారా ఎటువంటి సరఫరా జరిగినా దానిని అటకాయించటం ఇత్యాది కార్యక్రమాలతో సహా) పశ్చిమ రాజ్యాలవారు ఎటువంటి పరిస్థితులను ఎదుర్కొనవలసి వచ్చేదీ నేడు డల్లెస్ ఆ సమావేశంలో వివరించారట. అయితే వాటిని ఎదుర్కొనటానికి ఎటువంటి మార్గం అవలంబించేది పశ్చిమ రాజ్యాల మధ్య ఒక పూర్తి అంగీకారం ఇంకా కుదరలేదని ఆయన అన్నారట.

రష్యాతో సంప్రదింపులకు ముందు పశ్చిమ విదేశాంగ మంత్రుల సమావేశం
డల్లెస్ రాయదారం ఫలించినట్టే

బోన్, ఫిబ్రవరి 8

ప్రాగ్, పశ్చిమ రాజ్యాల మధ్య ముఖ్యంగా బెర్లిన్ విషయంపై బహుశ ఈ యేడాది జరుగబోయే సమావేశంపట్ల అనుసరించవలసిన విధానాన్ని రూపొందించటానికాను పశ్చిమ విదేశాంగమంత్రుల సమావేశాన్ని ఒక దానిని జరపాలన్న విషయంపై లండన్, పారిస్, బోన్ పట్టణాలలో జరిపిన సంభాషణల్లో ఒక అంగీకారం కుదిరిన తర్వాత అమెరికా విదేశాంగ మంత్రి డల్లెస్ నేడు ఇక్కడినుంచి స్వదేశానికి బైల్దేరి వెళ్ళారు. విదేశాంగమంత్రి సమావేశానికి పశ్చిమ జర్మనీ అంగీకరించినట్టు, అడనోవర్‌తో డల్లెస్ సంప్రదింపులు పూర్తి అయిన తర్వాత పశ్చిమ జర్మనీ ప్రభుత్వ ప్రతినిధి ఒకరు ప్రకటించారు. స్థలం, తేదీ తర్వాత నిర్ణయించబడతాయి. మార్చి, మే నెలల మధ్యలో సమావేశం మూడువంతులు పారిస్‌లో జరుగవచ్చునని భావించబడుతున్నది.

బ్రిటన్, ఫ్రాన్స్, పశ్చిమ జర్మనీ అభినేతలతో జరిపిన చర్చల వివరాలను డల్లెస్ బహుశ రేపు ఐసెన్‌హోవర్‌కు తెలియపరుస్తారని ఒక అమెరికన్ ప్రతినిధి అన్నాడు.

చౌకగా ఉక్కు ఉత్పత్తి
ప్రపంచంలోకెల్లా పెద్దవైన ఫర్నేస్‌లు నిర్మించటానికి రష్యన్ల పూనిక

మాస్కో, ఫిబ్రవరి 9

ఉక్కు ఉత్పత్తికాను (మామూలు కంటె నూటికి అయిదు వంతులు చౌకగా) ప్రపంచంలోకెల్లా పెద్దవైన "బ్లాస్ట్ ఫర్నేస్" లను నిర్మించటానికి రష్యన్ నిపుణులు పథకాలు రూపొందిస్తున్నట్టు సోవియట్ వార్తా సంస్థ నేడు పేర్కొనినది.

వాటిలో ఒకటి అమెరికాలో పెద్దదని భావించబడుతున్న ఫర్నేసు కంటె పెద్దదిగా ఉండి రోజుకు 70,000టన్నుల ముడి ఇనుము కరిగించగలదట.

కొన్ని ఫర్నేసులకు వచ్చే యేడాది నుంచే పునాది నిర్మించటం ప్రారంభిస్తామని టాస్ తన ప్రకటనలో వివరించినది.

గెజిటెడ్ ఆఫీసర్ల ఆస్తి వివరాలు
తెలియచేయాలని తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వం ఉత్తర్వులు

ఢాక్కా, ఫిబ్రవరి 9

తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వం తమ రాజపత్రిత గెజిటెడ్ ఆఫీసర్లంతా తమ తమ ఆస్తుల వివరాలను ప్రకటించాలని ఒక నోటిఫికేషన్ ద్వారా ఆదేశించినది.

గుడ్స్ ట్రెయిన్‌కు ప్రమాదం
బెల్లంపల్లి స్టేషన్ సమీపంలో

హైదరాబాద్, ఫిబ్రవరి 8

బెల్లంపల్లినుంచి కాజీపేట వెడుతున్న (గూడ్స్‌ట్రంక్ రూట్‌లో) ఒక గూడ్స్ ట్రెయిన్ నిన్నమధ్యాహ్నం పట్టాలు తప్పి ఇంజన్‌తోసహా అయిదు వాగన్‌లు బెల్లంపల్లిస్టేషన్ అవతలివైపు నేల కూలినట్లు నేటిఉదయం ఇక్కడికిచేరిన వర్తమానాన్నిబట్టి తెలుస్తున్నది.

ఎవరికీ గాయాలు తగులలేదు. పట్టాలు మట్టుకు కొంతమేర దెబ్బతిన్నాయి

డైవర్షన్ లైన్ వేయటంద్వారా పూర్తి రాకపోకలు తిరిగి నిన్న రాత్రి నుంచే ప్రారంభమైనాయి.

ఈ సంఘటనమూలంగా హైదరాబాదుకి వెళ్ళే గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్, జనతాఎక్స్‌ప్రెస్ ట్రెయిన్‌లు నాలుగు గంటలపాటు నిలిచిపోయాయి.

కాస్ట్ అక్కౌంట్స్ బిల్లుపై ఉభయ సభల కమిటీ నివేదిక
రాజ్యసభలో సమర్పణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9

కాస్ట్ అండ్ వర్క్స్ అక్కౌంట్స్ బిల్లుపై పార్లమెంట్ ఉభయ సభల సంయుక్త సంఘం తన నివేదికను నేడు రాజ్య సభకు సమర్పించినది. "సంఘం అధ్యక్షుడు శ్రీ సంతోష్‌కుమార్ బాసు నివేదికను సమర్పించారు".

ముందు ఏర్పడనున్న కాస్ట్ అండ్ వర్క్స్ అక్కౌంటెంట్స్ సంస్థ నిబంధనావళికి సంబంధించిన కొన్ని అంశాలకు, బిల్లుకు అవసరమైన విధంగా కాస్ట్ అక్కౌంటెంట్ పదనిర్వచనం మార్చబడినది. లోగడ సవరణ పూర్వం, కాస్ట్ అక్కౌంటెంట్ అంటే ప్రాక్టీస్‌లో ఉన్న సంస్థ సభ్యులని మాత్రమే అర్థం వచ్చేది. అయితే సవరణ ప్రకారం ప్రాక్టీస్‌లో ఉన్నా లేకపోయినా కాస్ట్ అక్కౌంటెంట్ అనవచ్చును.

కిరసనాయిలు ధరలను అదుపులో పెట్టడానికి చర్యలు
లోక్ సభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10

దేశంలో కిరసనాయిలు సరఫరా పరిస్థితి త్వరలో మరికొంత బాగుపడగలదని లోక్ సభలో నూనెగనుల

అగ్ని ప్రమాదం వల్ల 15 లక్షల ఆస్తి నష్టం

తన సర్వస్వాన్ని కోల్పోయిన ఒక ప్రముఖ వర్తకుడు గుండె చెదిరి చనిపోయినాడట

ఆల్మోరా, ఫిబ్రవరి 9

ఇక్కడికి 52 మైళ్ళ దూరంలో ఉన్న సిమల్‌గాయర్ అనే చోట సంభవించిన ఘోరమైన అగ్ని ప్రమాదం వల్ల 15 లక్షలరూపాయిల విలువగల ఆస్తి, వస్తువులు దగ్ధమైపోయినట్లు తెలుస్తున్నది.

పై సంఘటన ఫిబ్రవరి 7 వ తేదీన సంభవించినది.

అగ్ని ప్రమాదంలో తన సర్వస్వాన్ని కోల్పోయిన ఒక ప్రముఖ వర్తకుడు ప్రమాద వార్త వినగానే గుండె చెదిరి మరణించాడని ఇక్కడి అధికార వర్గాలలో తెలియవస్తున్నది.

వాషింగ్‌టన్, ఫిబ్రవరి 9

అమెరికా విదేశాంగమంత్రి శ్రీ జాన్ ఫాస్టర్ డల్లెస్ యూరప్ పర్యటన ముగించుకుని నేడు ఇక్కడకు తిరిగి వచ్చారు.

4 వ సంయుక్త వారం!
ముఖ్యంగా దంపతులు చూచి తీరవలసిన చిత్రం.....
శ్రీవెంకటేశ్వర వారి
సతీ సుకన్య
రాజేశ్వర్ కమల్
సికింద్రాబాద్ హైదరాబాద్
అటల సమయాలు: 6–15, 9–30
మహేశ్వరీ పిక్చర్స్ రిలీజ్–
(TRUPIX)

లూనెజ్ సమీపంలో మరొక నూనె బావి

త్వరలో త్రవ్వకం ప్రారంభం

కాలిఫ, ఫిబ్రవరి 9

లూనెజ్ నూనె బావివద్ద రష్యన్ శాస్త్రజ్ఞుల సహకారంతో పరిశోధనలు జరుపుతున్న భారత సహజ వాయువుల కమిషన్ నిపుణులు అదే ప్రాంతంలో మాలాసోని అనేచోట మరొక బావి త్రవ్వించటానికి నిశ్చయించినట్టు నేడిక్కడ తెలియవచ్చినది.

8000అడుగులలోతు త్రవ్వినతర్వాత, కొన్ని నెలల క్రితం, లూనెజ్ బావి మూసివేయబడినది. ఒక సమయంలో మూసివేయ బడిన బావి నుంచి మురికి నూనె 40 అడుగుల ఎత్తువరకు పైకి చిమ్మినది.

కొత్త బావి త్రవ్వకానికి లూనెజ్‌కి మూడు మైళ్ల దూరంలోని మాలాసోని తగిన స్థలంగా సహజ వాయువుల కమిషన్ నిశ్చయించినది. లూనెజ్ బావి వద్ద నూనె పరిమాణాన్ని నిశ్చయించటం పూర్తి కావటం జరిగితే త్రవ్వకం యంత్ర సామగ్రిని మాలాసోనికి తరలించుకుపోవచ్చునని ఇక్కడఅధికారులు భావిస్తున్నారు. బరోడాలో నూనె కోసం గాలిస్తున్న నిపుణులు, కొల్లగా నూనె లభ్యమయ్యే మరొక పరిశోధనా ప్రాంతాన్ని కూడా కనుగొన్నట్టు తెలుస్తున్నది.

ఆర్. టి. సి. ఉద్యోగుల యూనియన్

హైదరాబాద్, ఫిబ్రవరి 8

ఆర్.టి.సి. ఉద్యోగుల యూనియన్ స్వతంత్ర సంస్థఅని, అది కేంద్ర ట్రేడ్ యూనియన్లలో దేనికీ అనుబంధం చేయబడలేదని ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ ఎన్. సత్యనారాయణరెడ్డి నేడుస్పష్టంచేశారు ఆర్. టి. సి. ఉద్యోగుల యూనియన్‌ను రోడ్డు రవాణా కార్పొరేషన్ గుర్తించినదని కూడా ఆయన తెలిపారు.

విజయవంతమైన 8వ వారం
సెసిల్ బి. డిమిల్లీ సమర్పించు
ది టెన్ కమాండ్‌మెంట్స్
"THE TEN COMMANDMENTS"
ప్లాజా (PLAZA) సికింద్రాబాద్ ఫోన్: 6555

ముద్రణ * ప్యాకింగ్
లేఖనము * ర్యాపింగ్‌లకు
సిర్పూరు కాగితమును
ఉపయోగించండి
ఆర్ట్‌పేపర్, క్రోమోబోర్డ్‌లతో సహా అన్ని రకములైన కాగితములను తయారు చేయువారు
క్రీమ్‌లెయిడ్, కలర్ పింటింగ్
మా ప్రత్యేకత
ది సిర్పూర్ పేపర్ మిల్సు లిమిటెడ్
సిర్పూర్-కాగజ్‌నగర్, సెంట్రల్ రైల్వే

రైల్వేలలో వాడకందార్ల సహకార సంఘాలు

ప్రతి ఐదు మందిలోను ఒకరికి సభ్యత్వం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9

ఇండియాలోని ప్రతి ఇరవై మంది కార్మికులలోను ఒకరు రైల్వే వాడకందార్ల సహకార సంఘాలలో సభ్యులు. 1958 జూన్‌తో అంతమైన ఆర్థిక సంవత్సరంలో భారతీయ రైల్వేలలో సహకార సంఘాల నిర్వహణనుగురించి తయారు చేసిన తాజా నివేదికలో యీ విషయం వెల్లడించబడినది.

జూన్ మాసాంతంలో రైల్వేలలో 121 వాడకందార్ల సహకార సంఘాలు ఉన్నాయి. వీటిలోని మొత్తం సభ్యుల సంఖ్య 59,888. పశ్చిమ రైల్వేలలో సాలిసైటీల సంఖ్య అత్యధికంగా ఉంది. దక్షిణ రైల్వేలో సభ్యుల సంఖ్య అత్యధికంగా ఉంది. దేశం మొత్తంమీద ఉన్న సభ్యుల సంఖ్యలో 5 వ వంతు మంది దక్షిణ రైల్వేలో ఉన్నారు. దక్షిణ రైల్వే తర్వాత చెప్పుకోదగినవి పశ్చిమ కేంద్ర రైల్వేలు. ఈ రైల్వేలలో ఒక్కొక్కదాంట్లో 10 వేల మందికి పైగా సభ్యులు ఉన్నారు.

సర్వతోముఖాభివృద్ధి

రైల్వేలోని యీ సహకార సంఘాలు సర్వతో ముఖాభివృద్ధి సాధించాయని నివేదిక వల్ల తెలుస్తున్నది. అమ్మకాల విలువ క్రితం అర్థ సంవత్సరంలో 40.79 లక్షల రూపాయల నుండి, సమీక్షా కాలంలో 41.32 లక్షల రూపాయలకు పెరిగింది. దేశం మొత్తంమీద జరిగిన అమ్మకాలలో నాలుగోవంతుకు పైచిలుకు పశ్చిమ రైల్వేలో జరిగాయి. వాటా మూలధనం 64 లక్షల రూపాయల నుండి 9.50 లక్షల రూపాయలు పెరిగింది. వాటా మూలధనం విషయంలో గూడా పశ్చిమ రైల్వేదే అగ్రతాంబూలం.

క్రమబద్ధంగా సహకార సంఘాలను అభివృద్ధి పరచడానికి తీవ్రంగా కృషి చేయ వలసిందిగా రైల్వే బోర్డు వివిధ రైల్వే పాలక సంస్థలకు విజ్ఞప్తి చేసింది.

చిన్న తరహా పరిశ్రమల సహాయక సంస్థ

సాంకేతిక సహాయం, శిక్షణ సౌకర్యాల కల్పన

మద్రాసు, ఫిబ్రవరి 7

మద్రాసు నగరంలోని చిన్న తరహా పరిశ్రమల సహాయక సంస్థ 1958 చివరి పాదంలో రాష్ట్రంలోని అనేక చిన్న పరిశ్రమల యూనిట్లకు సాంకేతిక సహాయాన్ని అందజేసింది. ప్రణాళికల తయారీ యంత్రాల, అమర్పు, ఉత్పత్తి విధానాల ప్రదర్శన, సిబ్బందికి శిక్షణ మొదలైన సహాయ సౌకర్యాలను యీ సంస్థ కల్పించింది.

మద్రాసు నగరంలోని ఒక ప్రధాన ఫల పరిశ్రమ కేంద్రం యీ సంస్థతోడ్పాటుతో పళ్ళ ఉత్పత్తులకు ఒక ప్రత్యేక ఫ్యాక్టరీని నెలకొల్పారు. ఆ ఫ్యాక్టరీలో ఊరగాయాలు, పచ్చళ్ళు, జామ్‌లు, పళ్ళ రసాలతోటి తయారు చేసే పానీయాలు ఉత్పత్తి కాగలవు. వీటిని యిప్పుడు అమెరికా, బ్రిటన్, సింగపూరులకు ఎగుమతి చేస్తున్నారు. ఇటీవల ఒక ఫ్యాక్టరీ వారు చేతితో త్రిప్పే డబ్బాలకు సీళ్ళు వేసే యంత్రాన్ని కొనుక్కోగా, యీ సంస్థ జామ్‌ను ఆ డబ్బాలలో బంగీచేసి, సీళ్ళు వేసే పద్ధతిని చూపించారు.

భారత మహిళా సంస్థ మద్రాసు శాఖకు చెందిన పడుగురు సభ్యులకు పళ్ళు, కాయగూరలను నిలవచేసే పద్ధతిలోనూ, పళ్ళ ఉత్పత్తుల తయారీలోనూ శిక్షణ యిచ్చారు.

కొక్కుడు పొత్తముల ఫ్యాక్టరీ వారు ఆ పొత్తములకు నికెలుపూత పూయవలసిరాగా, యీ సంస్థ అందుకవసరమైన యంత్ర పరికరాలను సిఫారుచేసి అవి వచ్చిన తర్వాత వారిని నెలకొల్పడంలో సహాయ పడ్డారు.

ఒక "ఎలక్ట్రో-ప్లేటింగు" ఫ్యాక్టరీ గాను యీ సంస్థ ఒక డెక్రోమేటర్ ఘట్టాన్ని రూపొందించి ఇచ్చింది. బీద విద్యార్థులకు సాంకేతిక వృత్తులలో శిక్షణ ఇస్తున్న సంస్థ అక్కడి సీనియర్ విద్యార్థులకోసం పూతపూసే యంత్రం కావాలని కోరగా, అందుకవసరమైన యంత్ర పరికరాలు, రసాయనిక వస్తువులతో కూడిన ఒక ప్రణాళికను యీ సంస్థ రూపొందించి ఆ కేంద్రానికి ఇచ్చింది.

గిండీ లోని పరిశ్రమలవాడ లోని రేడియో విడిభాగాలను కూర్చే ఫ్యాక్టరీ వారికి యీ సంస్థ సహాయ పడింది.

మధురలోని ఒక ఆటబొమ్మల ఫ్యాక్టరీ వారికి కొన్ని అమూల్య సలహాలను, సూచనలను యీ సంస్థ యిచ్చింది.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9

కథియవార్ నియోజకవర్గం (పశ్చిమబెంగాల్) నుంచి ఇటీవల ఎన్నికైన కాంగ్రెస్ సభ్యుడు శ్రీ భోలానాథ్ విశ్వాస్ నేడు పార్లమెంట్‌లో ప్రమాణస్వీకారం చేశారు.

ఆంధ్రప్రదేశ్ సంగీత నృత్య నాటకోత్సవాల సందర్భంగా ఉదయన కూచిపూడి నాట్యం పోటీలలో గెలుపొందిన కుమారి కిళాంబి రాజకుమారి.

కరాచీలో నూనెశుద్ధి కర్మాగారం

విదేశకంపెనీల ప్రతినిధులతో పాకిస్తాన్ అధికారుల చర్చలు

కరాచీ, ఫిబ్రవరి 9

పాకిస్తాన్‌లో 11.5మిలియన్ల స్టెర్లింగ్ పౌండ్లు ఖర్చుతో ఒక నూనెశుద్ధి కర్మాగారాన్ని స్థాపించటానికిగాను ప్రభుత్వం బ్రిటిష్, అమెరికన్ నూనె కంపెనీలతో సంప్రతింపులను ప్రారంభించినది.

కర్మాగారానికి సంబంధించిన ఆర్థిక, సాంకేతిక వ్యవహారాలను చర్చించే నిమిత్తం బ్రిటిష్ కంపెనీ అయిన బర్మా షెల్ ప్రతినిధులు, అమెరికన్ స్టాండర్డ్ ఆయిల్, కాల్టెక్స్ కంపెనీల ప్రతినిధులు నిన్న ఇక్కడికి వచ్చారు.

ఈ కర్మాగారం కరాచీలో నిర్మించబడవచ్చునని, 1960 మధ్యభాగంలో ఉత్పత్తి ప్రారంభం కాగలదని అధికారికంగా తెలుస్తున్నది.

కాశ్మీర్‌కు సుప్రీం కోర్టు అధికారం విస్తరణ

వెంటనే జరగాలని భారతీయ జన సంఘ సమావేశం అభ్యర్థన

హైదరాబాద్, ఫిబ్రవరి 9

సుప్రీంకోర్టు, ఎన్నికల కమిషన్ అధికారాన్ని కాశ్మీర్‌కు కూడా విస్తరింపచేయాలని భారతీయ జనసంఘం యాజమాన్యాన నిన్నటిరోజున ఇక్కడ జరిగిన బహిరంగ సభలో ఒక తీర్మానం చేయబడినది. కాశ్మీర్ రాష్ట్రంలోని ప్రజలు, భారత దేశంలోని ఇతర ప్రాంతాలలోనివారు ఒకటే అన్న భావాన్ని కల్పించటానికి, జమ్మూకాశ్మీర్ ప్రాంతంలోనికి ప్రవేశించటంలోను, అక్కడ భూములను సంపాదించటంలోను భారత పౌరులపై ఉన్న అనర్హతలు వెంటనే తొలగింపబడాలని కూడా ఆ సమావేశం కోరినది.

కేరళకు కావలసిన ఆహార ధాన్యాలు

ఆంధ్రలో కొనుక్కోవలసినదని కేంద్రం సలహా ఇచ్చినట్లు శ్రీ కె. సి. జార్జి వెల్లడి

మద్రాస్, ఫిబ్రవరి 9

కేరళకు ఆహార ధాన్యాల కొటా ఎంతో జరిగేటట్టు చూడటానికి తాను ఢిల్లీ వెళ్ళటం వల్ల ప్రయోజన మేమీ కలగలేదని కేరళ ఆహార మంత్రి శ్రీ కె.సి. జార్జి నేడిక్కడ వెల్లడించారు.

వ్యవసాయ శాఖామంత్రుల సమావేశానికి తాను ఢిల్లీ వెళ్ళిన సందర్భంలో కేంద్ర ఆహార మంత్రితో కేరళ ఆహార పరిస్థితిపై సంప్రదించటం జరిగిందని కూడా శ్రీ జార్జి అన్నారు.

ఆంధ్ర నుంచి సంపాదించిన 4 లక్షల టన్నుల బియ్యం నుంచి 3 లక్షల టన్నులను కేరళకు కేటాయించటం అసంభవమని కేంద్ర ప్రభుత్వం తనకు తెలిపినట్టు కూడా కేరళ ఆహార మంత్రి వెల్లడించారు.

కోరిన ధాన్యాన్ని ఇవ్వటానికి నిరాకరిస్తూ కేంద్ర ప్రభుత్వం ఆంధ్రలో ఈ సంవత్సరం పండు జాగా పండినదని, కేంద్ర ప్రభుత్వం, తన రాష్ట్రానికి కావలసిన బియ్యాన్ని అక్కడి వర్తకులనుంచి సంపాదించుకోవటం సమంజసమని సలహా యిచ్చినదనికూడా శ్రీ జార్జి అన్నారు.

సంక్షిప్త వార్తలు

ఎర్నాకులం, ఫిబ్రవరి 9

కేరళ హైకోర్టు జడ్జిగా నియమించబడిన శ్రీమతి అన్నా చాండీ నేడిక్కడ ప్రమాణ స్వీకారం చేశారు. భారతదేశంలో ఒక మహిళ హైకోర్టు న్యాయమూర్తిగా నియమించబడటం ఇదే మొదటిసారి.

o o o

ఆగ్రా, ఫిబ్రవరి 9

అఫ్ఘన్ ప్రధాని సర్దార్ మహమ్మద్ దావుద్ నేడు తాజ్‌మహల్‌ను సందర్శించారు. తాజ్‌మహల్ సౌందర్యం వర్ణనాతీతమనీ, ఫోటోలు గాని, వర్ణ చిత్రాలుగాని తాజ్‌మహల్ సౌందర్యాన్ని వాస్తవికంగా ప్రదర్శించలేవనీ ఆయన ప్రశంసించారు.

o o o o

లండన్, ఫిబ్రవరి 9

బెర్లిన్ సమస్యపై యుద్ధ ప్రమాదం సంభవిస్తే ఆ తప్పంతా సోవియట్ ప్రభుత్వానిదేనని బ్రిటిష్ విదేశాంగ కార్యాలయాధికారి ఒకరు నేడు ఇక్కడ వ్యాఖ్యానించారు.

o o o

మాస్కో, ఫిబ్రవరి 9

మాస్కోలోని భారత రాయబారి శ్రీ కె. పి. ఎస్. మీనన్ సోవియట్ ప్రధాని శ్రీ కృశ్చేవ్‌ను కలుసుకొన్నారనీ, శ్రీ మీనన్ కోరికపై ఈ సమావేశం జరిగినదనీ టాస్ వార్తా సంస్థ నేడు ప్రకటించినది.

o o o

ఇంఫాల్, ఫిబ్రవరి 9

మణిపూర్ ప్రాంతంలో నాగా విద్రోహులకు, గస్తీ తిరుగుతున్న సైనిక దళానికి మధ్య జరిగిన పోరాటంలో ముగ్గురు నాగావిద్రోహులు మరణించారు.

o o o

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9

వెస్ట్‌ఇండీస్ క్రికెట్ జట్టుకు రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ నేడు రాష్ట్రపతి భవనంలో అల్పాహారవిందు యీశారు. క్రికెట్ కంట్రోల్ బోర్డు అధికారులు కూడా విందుకు హాజరైనారు.

o o o

జకార్తా, ఫిబ్రవరి 9

కంబోడియా ప్రధాని ప్రిన్స్ నరోడం సిహనౌక్ ఇండోనేసియాలో ఐదు రోజులపాటు అధికార పర్యటన జరిపే నిమిత్తం నేడు విమానంలో ఇక్కడకు చేరుకున్నారు.

ధరపరలు

కొత్తూరు సీతయ్య గుప్త దుకాణం

ఉస్మాన్‌గంజ్, హైదరాబాద్.

మంగళవారం 10-2-59

సన్న బియ్యం	68-0-0	74-0-0
" " కొ॥	57-0-0	62-0-0
దొడ్డు బియ్యం	52-0-0	53-0-0
బియ్యం అక్కుళ్లు	53-0-0	54-0-0
19 నెం. బియ్యం	54-0-0	56-0-0
తెల్ల జొన్నలు	43-8-0	45-2-0
చట్టి "	38-0-0	38-9-0
పచ్చ "	36-8-0	37-8-0
పసుపు	48-0-0	62-0-0
కందులు	65-0-0	73-0-0
ఎర్రకందులు చి॥	58-8-0	61-8-0
పెసలు	57-0-0	64-0-0
మినుములు	55-0-0	58-0-0
శనగలు	62-0-0	—
ఉలవలు	65-8-0	68-8-0
వెల్లముల	44-0-0	54-0-0
మిర్చి	180-0-0	170-0-0
"	211-0-0	—
చింతపండు	65-0-0	77-0-0
" పా॥	70-0-0	77-0-0
ఉల్లిగడ్డ	8-0-0	20-0-0
గోధుమలు	86-8-0	90-0-0
ఎర్రగోధుమలు	77-0-0	78-0-0
కుసుమలు	50-0-0	55-0-0
నువ్వులు	85-0-0	110-0-0
ఇలాతిపలుకు చి॥	58-0-0	61-0-0
ఇలాతిపలుకు పె॥	90-0-0	—
ఆముదాలు	60-9-0	—
సత్తిగింజలు	40-0-0	40-8-0
నూనె 12 నే॥	16-2-0	—
కందిపప్పు పె॥	90-0-0	92-0-0
కందిపప్పు చి॥	81-0-0	83-0-0
మినపపప్పు	74-0-0	78-0-0
పెసరపప్పు	80-0-0	85-0-0
శనగపప్పు	85-0-0	86-0-0
సిరశనగపప్పు	82-0-0	90-0-0
లంకపప్పు	78-0-0	—
ధనియాలు	77-8-0	105-0-0
యిలాతికాయ	62-0-0	—

వెండి, బంగారం

(దబ్బడ భూపయ్య నారాయణ దుకాణం)

వెండి, బంగారం నగలవర్తకులు
సిద్దిఅంబర్ బజార్, హైదరాబాద్

తేజాపు బంగారం	116-25
కిసాన్ మార్క్ బిల్లలు	116-50
వెండి తు॥ 100 కి	195-50
వెండి తు॥ 1 కి	1-97
సవరన్	78-00

ఆకాశవాణి

గురువారం, ఫిబ్రవరి 12, 1959

హైదరాబాద్ [ఎ]

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం (స్టూ. 8.) 6-35 కార్యక్రమ వివరణ, 6-40 భక్తి సంజని, 7-00 తెలుగున వార్తలు, 7-15 ఆకాశవాణి రికార్డింగ్ (విజయవాడ నుండి రిలే), 7-30 కె. పి. అరుణాచలం: నాదస్వరం (తిరుచ్చినుండి రిలే) 8-00 ఆంగ్లమున వార్తలు, 8-15 హిందీలో వార్తలు, 8-30 కె. పి. అరుణాచలం: నాదస్వరం (తిరుచ్చినుండి రిలే) 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 స్త్రీల కార్యక్రమము (ఉర్దూ), 1-00 కార్మికుల కార్యక్రమము; కలిసి పనిచేద్దాం (రూపకము) 1-30 ఘజల్ (గ్రా. 8.), 1-50 తెలుగున వార్తలు, 2-00 సారంగి: నిలయవిద్వాంసుడు, 2-10 ఉర్దూలో వార్తలు 2-20 పాఠశాలలకు [ఉర్దూ] 2-50 సారంగి: నిలయవిద్వాంసుడు 3-00 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు [విజయవాడ నుండి రిలే] 3-30 విరామ సంగీతము 3-45 ఉన్నత పాఠశాల విద్యార్థులకు: డార్విన్ 150వ జన్మదినము: ప్రసంగము 4-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 మరాటీలో కార్యక్రమము 7-00 తెలుగున వార్తలు 7-15 రూపకము [ఉర్దూ] 7-30 రసమయి, ప్రసంగము: నోరి నరసింహశాస్త్రి 7-45 రాగం, తానం, పల్లవి 8-30 రేడియో వార్తా వాహిని 8-40 విరామ సంగీతము [గ్రా. 8.] 8-45 సుగమ్ సంగీత్ (స్టూ.8.) 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 అన్నపూర్ణి: నృత్య నాటిక (తిరుచ్చి నుండి రిలే) 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

బి

42.02 మీ (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె 9-00 ప్రసార సమాప్తి.

30. 66 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 వయొలిన్ యుగళం: ఎస్.ఎల్.ఎన్. శాస్త్రి, పి. కుప్పుస్వామి 1-00 హైదరాబాద్ ఎ వలె 2-10 తిరువెంగాడు సుబ్రహ్మణ్య పిళ్ళై: నాదస్వరం (స్టూ.8.) 2-20 వి. ఆర్. ధనం 2-50 హైదరాబాద్ ఎవలె 4-15 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

60. 14 మీ (4988 కిలోసై)

ఉ॥ 6-00 హైదరాబాద్ ఎవలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగునవార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 హైదరాబాద్ ఎవలె 9-15 శాస్త్రీయ సంగీతం (తిరుచ్చినుండి రిలే) 9-30 హైదరాబాద్ ఎవలె 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీటర్లు (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం 6-40 భక్తి రంజని 7-0-0 తెలుగున వార్తలు 7-15 ఆకాశవాణి రికార్డింగ్ 7-30 కె. పి. అరుణాచలం: నాదస్వరం (తిరుచ్చినుండి రిలే) 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 కె.పి.అరుణాచలం: నాదస్వరం (తిరుచ్చినుండి రిలే) 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 గానసుధ (గ్రా. 8.) 1-00 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్ నుండి రిలే) 1-20 లలిత సంగీతం (గ్రా. 8.) 1-50 తెలుగున వార్తలు 2-00 ప్రసార సమాప్తి.

సా॥ 3-00 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు, రాష్ట్ర ప్రభుత్వము విధులు: సాంకేతిక విద్య, ప్రసంగము: ఎమ్. సత్యనారాయణ్ 3-30 శ్రోతల కోరిన పాటలు 3-45 ఉన్నత పాఠశాల విద్యార్థులకు (హైదరాబాద్ నుండి రిలే) 4-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయవార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగునవార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7 3 రసమయి (హైదరాబాదునుండి రిలే) 7-45 రాగం, తానం, పల్లవి: టి. ఎస్. స్వామినాథపిళ్ళై: వేణువు (మద్రాసు నుండి రిలే) 8-30 రేడియో వార్తా వాహిని (ఢిల్లీనుండి రిలే) 8-40 గానసుధ (గ్రా. 8.) 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 శాస్త్రీయ సంగీతం (తిరుచ్చినుండి రిలే) 9-30 అన్నపూర్ణి: నృత్య నాటిక (తిరుచ్చినుండి రిలే) 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

టోక్యో, ఫిబ్రవరి 9

ఆత్మ రక్షణకోసం కూడా జపాన్ అణ్వాయుధాలను ఉపయోగించమని ప్రధాని కిషి నేడు ప్రకటించారు.

పార్లమెంటు బడ్జెట్ కమిటీ సమావేశంలో ప్రసంగిస్తున్న శ్రీ కిషి తమ దేశంలోనికి అణ్వస్త్రాలను తీసుకురావటానికి ఎవరికి అనుమతి ఇవ్వమని అన్నారు.

మీ వ్యాపార కేంద్రాలను, మీ గృహాలను
సరిగ్గా పరిశుభ్రపరుచుకోండి
చార్ మినార్
ఆస్‌బెస్టాస్ సిమెంట్ ప్రొడక్ట్సును ఉపయోగించండి
మీ అవసరాలన్నిటికీ చార్‌మినార్ రూఫింగ్, డక్టింగ్ ప్లాంటర్లు, పైపులు, చదునైన పలకలను కోరి లాభం పొందండి
మీకు సమీపంలో నున్న డీలరును కలుసుకోండి; లేదా సచిత్ర కరపత్రాలకై వ్రాసి తెప్పించుకోండి
హైదరాబాద్ ఆస్‌బెస్టాస్ సిమెంట్ ప్రొడక్ట్సు లిమిటెడ్

విజయవంతమైన 1వ సంయుక్త వారం
విజయ ప్రొడక్షన్స్ వారి
అప్పు చేసిపప్పుకూడు

ఎన్.టి. రామారావు, జమున, జగ్గయ్య, సావిత్రి, రంగారావు, రేలంగి, గిరిజ
ఇ. వి. సరోజ డాన్సు గేవాకలర్‌లో
సాగర్ హైదరాబాద్ | ప్యారడైజ్ సికింద్రాబాద్ | మార్కండేయ వరంగల్
ఫిబ్రవరి 15 నుండు సాగర్‌లో మాత్రం మధ్యాహ్నం 2-30 గంటలకు ప్రత్యేక మ్యాటినీ గలదు
(TRUPIX) —విజయరిలీజ్—

13వ తేదీన మ॥2 గంటలకు మ్యాటినీతో విడుదల
తరతరాలనుంచి స్మరింపబడుతున్న ఒక మహోజ్వల పౌరాణిక అధ్యాయం
ఎమ్. ఏ. వి. ప్రొడక్షన్సువారి
సంపూర్ణ రామాయణం
(తెలుగు)

తారాగణం:
ఎన్. టి. రామారావు, పద్మిని, శివాజీగణేశన్, జి. వరలక్ష్మి, ఎమ్. ఎన్. రాజమ్, నాగయ్య, సంధ్య, కన్నాంబ
నిర్మాత: ఎం. ఏ. వేణు
దీపక్ మహాల్ హైదరాబాద్ | రాజేశ్వర్ సికింద్రాబాద్
ఆటల సమయాలు: 2-00, 5-30, 9-15
(Trupix) — చక్రియా రిలీజ్ —

ఉత్తర ప్రదేశ్ అసెంబ్లీ నుంచి ప్రతిపక్ష సభ్యుల నిష్క్రమణ

లక్నో, ఫిబ్రవరి 10

అతి ముఖ్యమైన వాయిదా తీర్మానాలు తప్ప తక్కినవన్నీ అనుమతింపదగినవా కావా అనేవిషయాన్ని తాము తమ ఛేంబర్‌లోనే నిర్ణయిస్తామని ఉత్తరప్రదేశ్ అసెంబ్లీలో స్పీకర్ శ్రీ ఎ. జి. ఖేర్ ఇచ్చిన రూలింగ్ పట్ల నిరసనగా నేడు సోషలిస్టు, కమ్యూనిస్టు పక్ష సభ్యులు సభ నుంచి నిష్క్రమించారు.

నేడు ప్రశ్నోత్తరాల సమయం తర్వాత స్పీకర్ తమవద్దకు29వాయిదా తీర్మానాలు పంపబడినవనీ, అవన్నీ కూడా అంత ముఖ్యమైనవి కావు గనక సభలో పరిశీలించకుండానే వాటికి అనుమతి నిరాకరిస్తున్నాననీ ప్రకటించారు దానిపై ప్రతిపక్ష సభ్యులు సభ నుంచి నిష్క్రమించారు.

సరిహద్దు కాల్పులపై పాక్ అధికారులకు ఇండియా ఆక్షేపణ

సిల్చర్, ఫిబ్రవరి 9

సరిహద్దుకు ఇవతలివైపున ఉన్న అమాయకులైన భారత, పౌరులపై పాక్ సాయుధ దళాలు (నిష్కారణంగా కాల్పులు జరిపినందుకు కేచార్ (అస్సాంలో) డిప్యూటీ కమిషనర్ తమ ప్రత్యామ్నాయ అధికారియైన స్పిల్టెట్ (పాకిస్తాన్‌లో) డిప్యూటీ కమిషనర్‌కు ఈరోజున తీవ్ర ఆక్షేపణలు తెలియజేశారు.

తుషేర్ గ్రామ్‌లో కేంద్రీకరిస్తున్న పాక్ సాయుధ దళాలు ఏ మాత్రం కారణంలేకుండానే నిన్నరాత్రి భాంగా బజార్‌పై 12 రౌండ్లు కాల్చారని ఒక అధికార ప్రతినిధి నేడు తెలియజేశారు. హర్తాకిట్లలో పాక్ సాయుధదళం వారు రాత్రింబగళ్లు కాల్పులు జరుపుతూనే ఉన్నట్టు ఈ రోజు సాయంకాలం అందిన సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది.

ఈ కాల్పులకు బదులుగా తిరిగి కాల్పులు జరపక భారత సరిహద్దు దళం వారు చాలా ఓరిమి ప్రదర్శించారని తెలుస్తున్నది.

కుషియారా నది అవతలి ఒడ్డుపైన ఉన్న తుషేర్ గ్రామ్ భారత గ్రామం. కాని పాకిస్తాన్ అక్రమంగా దానిని ఆక్రమించుకొన్నది.

నగీ పేరిట వీధి

(2వ పేజీ తరువాయి)

మాత్రం నిజం లేదని ఆయన అన్నారు.

మేయర్ రూలింగ్ చట్టవిరుద్ధంఅన్న నేటి తీర్మానాన్ని కూడా అసలు తీర్మానాన్ని ప్రవేశపెట్టిన స్వతంత్ర సభ్యుడే (శ్రీ లెహ్రీమ్) ప్రవేశపెట్టాడు తీర్మానంపై సభ్యులు దాదాపు 3 గంటలపాటు చర్చ జరిపారు. ఆరోపణలు, ప్రత్యారోపణలు "సిగ్గు", "సిగ్గు" అన్న అరుపులతో సభా భవనం అంతా దద్దరిల్లిపోయి చివరికి తీర్మానం ఓడిపోయినది.

చర్చ సందర్భంలో కాంగ్రెస్ ప్రతిపక్ష నాయకుడు శ్రీ వి. ఎన్. దేశాయి మేయర్ రూలింగ్‌ను తీవ్రంగా విమర్శించారు. మేయర్ పదవిని చేపట్టిన పది నెలల్లోను శ్రీ మిరాజ్‌కర్ అనేకసార్లు తప్పుడు రూలింగులు ఇవ్వటం జరిగినదనీ, ప్రస్తుతం చర్చించబడుతున్న రూలింగు కూడా అటువంటిదే అనీ ఆయన అన్నారు. మేయర్ నిష్పక్షపాతంగా వ్యవహరించటం లేదనీ ఆయన ఇచ్చే ప్రతిరూలింగు ఏవో కొన్ని రాజకీయ కారణాలను దృష్టిలో పెట్టుకొని ఇవ్వటం జరుగుతున్నదనీ శ్రీ దేశాయి అన్నారు

సెంట్ లూయీ, ఫిబ్రవరి 10

ఈ నేడిక్కడ సంభవించిన ఒక తుపాను వల్ల కనీసం 17 మంది అయినా మరణించి ఉంటారని, 820 మందికి పైగా గాయపడి ఉంటారని ఎన్నో యిళ్ళు కూలిపోయినాయని తెలుస్తున్నది.

ఆర్. టి. సి. బస్సు ఛార్జీలు మార్పుచేసే ఆలోచన ఇప్పట్లో ఏమీ లేదట

హైదరాబాద్, ఫిబ్రవరి 9

కోడ్డు రవాణా కార్పొరేషన్ బస్సుల ఛార్జీలను మార్పుచేసే ప్రతిపాదన ఏదీ ప్రస్తుతం తమఆలోచనలో లేదనికార్పొరేషన్ ఉద్యోగి ఒకరు నేడు పత్రికా విలేఖరులకు తెలియపరిచారు.

ఆంధ్రప్రాంతంలో ఇంతకు పూర్వం మైలుకు 7 న్నర పైసలుగా ఉన్న చార్జీలు నయాపైసలుగా మార్పు చేయబడినదని ఆర్. టి. సి బస్సులు మైలుకు 7 పైసలకు మించి వసూలు చేయట్లేదని కూడా ఆయన అన్నారు.

అమెరికన్ నీగ్రో నాయకుడు బొంబాయి రాక

బొంబాయి, ఫిబ్రవరి 9

అమెరికన్ నీగ్రో నాయకుడుమార్టిన్ లూథర్ కింగ్ భారతదేశంలో నెల రోజులు పర్యటించటానికిగాను నతీసమేతంగా బీరుట్‌నుంచి ఇక్కడికివచ్చారు. ఈదేశంలోఉండగా ఆయన ప్రధాని నెహ్రూను, ఆచార్య వినోబా భావేను కలుసుకొంటారు.

డల్లెస్ సెలవు

(1 వ పేజీ తరువాయి)

కూడా పూర్తయ్యేవరకు పదవిలో ఉండాలని డల్లెస్ అనుకుంటున్నట్టయితే ఆయన కొంచెం ఎక్కువకాలం విశ్రాంతి తీసుకోవలసిన అవసరం రావచ్చునని వారు అభిప్రాయపడుతున్నారు.

1931 లో మరో అధ్యక్షుడు అధికారంలోకి వచ్చేవరకు విదేశాంగ కార్యదర్శిగా పని చేస్తూనే ఉండాలని డల్లెస్ కోరికైనట్టు తెలుస్తున్నది.

కాని ఆయన ఆరోగ్యం మరీ దిగజారిపోవటం సంభవించిన పక్షంలో ఆయన స్థానంలో మరొకరిని నియమించే విషయమై అధ్యక్షుడు తీవ్రంగా ఆలోచించవలసి ఉంటుంది.

శ్రీ హెర్టర్ కీళ్ళనొప్పితో బాధపడుతూ ఉన్నాడు గనక ఆయనకూడా అప్పటికాలం విదేశాంగ కార్యదర్శిగా పనిచేయజాలడు. డల్లెస్ రాజీనామా ఇవ్వటం సంభవిస్తే ఆయన స్థానంలో నియమింపబడటానికి అవకాశ మున్న వారిలో హెన్రీకాబిట్ లాడ్జ్ పేరు ముందు చెప్పబడుతున్నది. ఈయన ప్రస్తుతం ఐక్యరాజ్య సమితిలో అమెరికా ప్రతినిధి వర్గానికి నాయకుడుగా ఉన్నారు. ఈయన తర్వాత అమెరికాలో ఈ నాడు అగ్ర శ్రేణికి చెందిన ఆర్థిక శాస్త్రవేత్తగా పరిగణింపబడుతున్న డల్లెస్‌కు అవకాశాలున్నాయి. పోతే యూరప్‌లో మిత్ర సేనల సర్వసేనాధిపతిగాను, నాటోలో ఐసెన్‌హోవర్ కుడిభుజంగాను ఉంటూ వచ్చినజనరల్ ఆల్‌ఫర్డు గుంథర్ పేరు కూడా చెప్పబడుతున్నది. న్యూయార్కు మాజీ గవర్నర్ శ్రీ థామస్ దిలీకి కూడా అవకాశాలు ఉన్నాయట.

కాని ప్రాణం మీదికి వస్తేనే కాని రాజీనామా గురించి డల్లెస్ ఆలోచించటమైనా జరగదని పరిశీలకుల భావిస్తున్నారు.

విదేశాంగ మంత్రుల సమావేశాన్ని ఏర్పాటు చేయటానికి ప్రస్తుతం ఇక్కడి విదేశాంగ శాఖలో జరుగుతున్న సన్నాహాలు డల్లెస్ అనారోగ్యాల కారణంగా వెనకబడవచ్చునని ఒక వదంతి ప్రచారంలోకి వచ్చినది కాని అధికార వర్గాలవారు చెప్పిన మాటలో ఇలా జరిగే సూచనలేమీ గోచరించలేదు. అలాటి ఆలోచన తగదని అధికారులు అంటున్నారు. విదేశాంగ సమావేశమనేది జరగటమనేదిసంభవిస్తే దానిలో అమెరికా తరఫున డల్లెస్ పాల్గొంటారని జేమ్స్ హాగెర్టీ ప్రకటించటం కూడా జరిగింది.

డల్లెస్‌ను ఈ రోజున ఆయన నివాసగృహంలో ముగ్గురు డాక్టర్లు పరిశీలించారు.

పరీక్షలలో విద్యార్థుల అవినీతి చర్యలు

అరికట్టే నిమిత్తం ఒక పథకం అవసరమని హైకోర్టు న్యాయ మూర్తి సూచన

హైదరాబాద్, ఫిబ్రవరి 10

పరీక్షలలో విద్యార్థులు అవలంబించే అవినీతికరమైన చర్యలను కనిపెట్టటానికి ఒక పథకాన్ని తయారు చేయవలసినదని, ఆ పథకం ఏ విధమైన పొరబాటుకు అవకాశం ఇవ్వనిదిగా ఉండేటట్టు చూడవలసినదని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ పి. సత్యనారాయణరాజుగారు సెకండరీ విద్యా విధానం బోర్డు వారికి నేడు సూచించారు.

1958మార్చిలో జరిగిన ఎస్.ఎస్.ఎల్.సి. పరీక్షకు కూర్చున్న విద్యార్థులలో 408 మంది ఫలితాలు రద్దుచేయబడటం, మరొక సంవత్సరంపాటు, అంటే 1959 అక్టోబర్ 1959మార్చినెలలలో జరిగేపరీక్షలకు, వారు కూర్చోరాదని నిషేధింపబడటం జరిగింది. ఆవిద్యార్థులు హైకోర్టు న్యాయమూర్తి శ్రీ రాజుగారు ఉద్ఘాటించారు.

పైవిధమైన బోర్డు చర్యవల్ల, ఏఒక్క అమాయక విద్యార్థికి అన్యాయం జరిగే అవకాశం ఉన్నా ఆపద్ధతి నిష్క్రమమైనదిగాభావించబడటానికి వీలులేదని, అవినీతికర చర్యల నిషేధానికి ఇంతకంటే సరైన మార్గం అవలంబింపబడటం అవసరమేనని నిర్ణయించుకోవలసి ఉంటుందని కూడా శ్రీ రాజుగారు పేర్కొన్నారు.

కేరళ విద్యా బిల్లు రాష్ట్రపతి పరిశీలన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10

రాష్ట్రపతి ఆమోద ముద్రను పొందటానికి గాను కేరళ విద్యా బిల్లు జనవరి 12 వ తేదీ నాడు వచ్చినదని, ఇప్పుడు దానిపై పరిశీలన జరుగుతున్నదని రాజ్యసభలో శ్రీ నవాబ్‌సింగ్ చౌహాన్ ప్రశ్నకు సమాధానమిస్తూ దేశ వ్యవహారాల శాఖలోని మంత్రి శ్రీ బి ఎన్. దాతార్ నేడు చెప్పారు.

సుప్రీం కోర్టు ఆదేశానుసారం ఈ బిల్లులో మార్పులు చేయబడ్డాయి గనక ప్రభుత్వం ఈ బిల్లుపై తిరిగి మొదటి నుంచి పరిశీలన జరపవలసి ఉంటుందని శ్రీ దాతార్ అన్నారు.

ప్రధాని నెహ్రూ పునరుద్ఘాటన

(1వ పేజీ తరువాయి)

భూ కమతాల గరిష్ఠ పరిమితుల విషయం ప్రస్తావించి, ఇది జరగని పక్షంలో జమీందారీ విధానం మళ్ళీ విజృంభించే ప్రమాదం కలదని ఆయన హెచ్చరించారు.

పశ్చిమ రాజ్యాలు శాస్త్ర విజ్ఞానాన్ని విని యోగించుకుని తమ సంపదలను అభివృద్ధి చేసుకున్నాయనీ, మన దేశంలోకూడా ఇటువంటి కృషి జరుగుతున్నదనీ ఆయన అన్నారు.

అంతకు ముందు శ్రమదానంతో నిర్మించబడిన ఒకమైలు పొడవు రోడ్డుకు ఆయన ప్రారంభోత్సవం చేశారు.

సంపాదక లేఖలు

(2 వ పేజీ తరువాయి)

సాహసించే ముందు యీ తిరుగుబాటు దారులు దన జాతీయ దృక్పథాన్ని ప్రదర్శించుకొన్నది. ప్రభుత్వ పక్షానికి సరైన జాతీయ ప్రతిపక్షంగా ఉండగలిగేదీ అయిన అఖిల భారతీయ పక్షం ఉన్నదేమో వెదకటం శ్రేయస్కరం. విజ్ఞతా పూర్వకము కాదా? దేశభక్తి, మాతృభూమిపట్ల సేవాభావం, జాతీయ శ్రేయస్సు పట్ల హృదయ పూర్వకమైన ఆసక్తిగల యీ తిరుగుబాటు దారులు-ఎట్టి పాటిక భావాలు లేకుండా-అట్టి పక్షంయొక్క స్వరూపాన్ని పరిశీలించవచ్చు. దానిలో నమ్మకం కలిగితే అట్టి జాతీయ సంస్థను బలపరచటానికి ముందుకు రావాలి.

నేను ఏ రాజకీయ కక్షంలోనూ లేని సామాన్య పౌరుడను. మన సంస్కృతి ధర్మ తత్వజ్ఞానాలతో అంతర్నిహితమైన గొప్పతనంలో కల విశ్వాసంతో, భారతమాత వైభవ శిఖరాలను అందుకోవాలనే ఆకాంక్షతో వారి ఆలోచనకై నేనీ ఉత్తరాన్ని వ్రాస్తున్నాను.

పిన్నమనేని లింగయ్య చౌదరి,
మచిలీపట్నం

జహీరాబాద్ తాలూకాలో 80 కొత్త పంచాయతీ సంఘాలు

మార్చి నెలలో ఎన్నికలకు ఏర్పాట్లు

హైదరాబాద్, ఫిబ్రవరి 10

జహీరాబాద్ తాలూకాలో 80 గ్రామపంచాయతులు స్థాపించి వచ్చే మార్చి నెలలో ఎన్నికలను జరిపించటానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి.

Printed and Published by Srimati Sita Yudhvir at 'Vir Milap Press' Mukarramjahi Road Hyderabad,
Editor: K.S. Subrahmanyam

శ్రీ ఎం. ఓ. మత్తాయ్ రాజీనామా లేఖ

పార్లమెంట్ హక్కుల కమిటీ పరిశీలనకు అప్పగింత

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10

ఇటీవలివరకు ప్రధాని నెహ్రూకు ప్రత్యేక కార్యదర్శిగా వ్యవహరించిన శ్రీ ఎం. ఓ. మత్తాయ్ తన పదవికి రాజీనామాసిస్తూ పంపిన లేఖలోని కొన్ని విషయాలు పార్లమెంట్ అధికారాలను ధిక్కరించటం కావచ్చునే మో పరిశీలించవలసిందని లోక్ సభ నేడు హక్కుల కమిటీకి సూచించినది.

హక్కుల సమస్యను గురించి ప్రప్రథమంగా జనసంఘం సభ్యుడు శ్రీ అతల్ బిహారి వాజపేయి ప్రసంగించారు. ఆ వెంటనే కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ హిరేన్ ముఖర్జీ పైవిషయాన్ని హక్కుల కమిటీ పరిశీలనకు అప్పగించాలని ప్రతిపాదించటం జరిగింది. పై ప్రతిపాదనను సభ ఆమోదించింది.

యథార్థం తెలుసుకొనకుండా ప్రభుత్వోద్యోగులను విమర్శించే తత్వం పార్లమెంట్‌లోను, పత్రికలలోను తీవ్రంగా ప్రబలుతున్నదని, దానివల్ల ఉద్యోగులలో ఉన్న క్రమశిక్షణ దెబ్బతింటున్నదని, ఆ పరిస్థితిలో కేంద్ర ప్రభుత్వోద్యోగమన్నా, అసలు ఉద్యోగమన్నా ఆత్మగౌరవంగల ఎవరూ లక్ష్యం చేయకపోవటం కూడా సంభవమేనని శ్రీ మత్తాయ్ తమ లేఖలో పేర్కొన్నారు.

ప్రథమంగా పై సమస్య తన దృష్టికి తీసుకు రాబడినప్పుడు ప్రధాని నెహ్రూ శ్రీ మత్తాయ్ అలా అనటం ఉచితంగా లేదని, అయినా అది హక్కులకు సంబంధించిన విషయం కాగలదని తాను భావించటం లేదని, అనుచితత్వానికి - హక్కులకు ఉన్న అంతరాన్ని సభ్యులు గ్రహించటం సమంజసమని అన్నారు

పై విషయం చర్చకు వచ్చినతర్వాత శ్రీ ముఖర్జీ ప్రతిపాదనను తాము ప్రతిఘటింపబోవటం లేదని శ్రీ నెహ్రూ అనటం జరిగింది.

శ్రీ మత్తాయ్ వ్రాసిన లేఖలోని విషయాలు హక్కులకు భంగం కలిగించేవిగా ఉన్నాయని తాము మొదట అనుకోనట్టు,అయినా అది చర్చనీయాంశమే అని స్పీకర్ వెల్లడించటంవల్ల, ఆ విషయం పూర్తిగా పరిశీలింపబడాలని తాముకూడా కోరుతున్నట్టు ప్రధాని నెహ్రూ తెలియ చేశారు.

హక్కుల కమిటీకి పై విషయాన్ని అప్పగించాలన్న ఆలోచన వదులుకోవాలని అనంతరం రాజామహేంద్రప్రతాప్ సూచించగా ప్రధానినెహ్రూ,అలాజరగటానికి వీలు లేదన్నారు. పై ప్రతిపాదన సభ్యులు కోరిన ప్రకారం హక్కుల కమిటీకి అప్పగింపబడకపోయినట్టయితే అసలు విషయాన్ని మరుగుపరచటానికిగాని, లేదా దాని తీవ్రతను తగ్గించటానికిగాని ప్రయత్నం జరిగినట్టు భావింపబడవచ్చునని కూడా ఆయన అన్నారు.

పై విషయం ఏ ఒక పార్టీకి గాని, వర్గానికిగాని సంబంధించినదిగా చూడబడరాదని కూడా ప్రధాని నెహ్రూ సూచించారు.

శ్రీ మత్తాయ్‌ని పార్లమెంటు న్యాయస్థానం ముందుకు పిలిచి, సంజాయిషీ తీసుకుని, దానిమీద సభ్యులే ఒక నిర్ణయానికి రావటం సమంజసంగా ఉంటుందని సోషలిస్టు సభ్యుడు శ్రీ విజి రాజసింగ్ ప్రవేశపెట్టిన సవరణను సభ నిరాకరించింది.

కృశ్చేవ్ లేఖ

(1వ పేజీ తరువాయి)

జి. గోరే ప్రశ్నించారు.

రష్యా ప్రధాని ఈ విషయంపై అలాటి లేఖ వ్రాయటం చాలా సమంజసంగా ఉన్నదని ప్రధాని నెహ్రూ సమాధాన మిచ్చారు. ఇందులో సలహా ఇవ్వటమనే ప్రశ్నే లేదు. ఖిలాయ్ కర్తాగారాన్ని ఉభయదేశాలు కలిసిసంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈ పథకం పట్ల ప్రధాని కృశ్చేవ్ చాలా ఆసక్తిని ప్రదర్శించారు అని శ్రీ నెహ్రూ అన్నారు. ఆయనఈవిషయాన్నిగురించి వ్యక్తిగతంగా తమకొక ప్రత్యేక లేఖను కూడా వ్రాశారని ఆయన అన్నారు. "ఇలా వ్రాయటం సబబేకాదు, ప్రశంసనీయం కూడాను" అని ఆయన అన్నారు.

కొన్ని పనులలో అనవసర జాప్యం జరుగుతున్నందుకు కృశ్చేవ్ అసంతృప్తిని ప్రకటించారన్న మాట నిజమేనా అని శ్రీ రేణు చక్రవర్తి ప్రశ్నించారు.

సమాధానమిస్తూ ప్రధాని నెహ్రూ నిజం చెప్పాలంటే కొన్ని పనుల విషయంలో కొంత జాప్యం జరిగినా మళ్ళీ సవరించుకొనటం జరిగినదని ప్రధాని అన్నారు.

ఏ పనిలో జాప్యం జరిగిందో సోవియట్ ప్రధాని పేర్కొన్నారా అని శ్రీ రాధారమణి ప్రశ్నించారు.

సమాధానమిస్తూ శ్రీ నెహ్రూ ఆ లేఖ వ్యక్తిగత మైనది, రహస్య మైనది గనక వివరాలేమీ వెల్లడించ దలచుకోలేదని అన్నారు. పోతే జరిగిన ఆలస్యం సోవియట్ ఇంజనీర్లవల్ల కాని, భారత ప్రభుత్వంవల్ల కాని జరగలేదని, కంట్రాక్టర్ల వల్ల జరిగింది మాత్రమేనని ప్రధాని చెప్పారు.

పంచదారపరిశ్రమ సమస్యలు

అభివృద్ధి మండలి సమావేశంలో చర్చ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10

భారత దేశంలో పంచదార పరిశ్రమకు సంబంధించిన అనేక సమస్యలు ఫిబ్రవరి 18, 14 తేదీలలో యిక్కడ జరుగనున్న పంచదార పరిశ్రమ అభివృద్ధిమండలి సమావేశంలో చర్చకు రాగలవు.

పంచదార పరిశ్రమకు మంజూరైన లైసెన్సులు, పంచదార ఫ్యాక్టరీలలో ఉత్పత్తి వ్యయం ప్రమాణీకరణకు ప్రత్యేక సంఘం రూపొందించిన నివేదిక పంచదార ఉత్పత్తిప్రమాణాలనుగురించి స్థాయీ సలహా సంఘ సిఫార్సులుకూడా ఈ సారి చర్చకు రాగలవు.

పంచదార చెరుకుపై సెస్సు విధింపు అభివృద్ధి కృషికి దాని వినియోగాలను, పరిశీలించటానికి నెలకొల్పిన సంయుక్త సంఘం సాధించిన అభ్యుదయం ఈ సమావేశంలో సమీక్షించబడుతుంది చెరుకు నాణ్యాన్ని బట్టి మూల్యం చెల్లించే పథకం పంచదార పరిశ్రమకు సంబంధించిన పరిశోధనలు, ఉత్పత్తి సామర్థ్యం పెంపుదల పథకాలు సాధించిన అభ్యుదయం కూడా సమీక్షించబడగలదు

పంచదార పరిశ్రమ అభివృద్ధి మండలికి కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ యం. లాల్ అధ్యక్షుడు. పంచదార పరిశ్రమ ప్రతినిధులూ, అఖిల భారత పంచదార చెరుకు ఉత్పత్తిదార్ల సమాఖ్య పంచదార వ్యాపార్లు, వాడకందార్ల ప్రతినిధులూ పంచదార సాంకేతిక విజ్ఞానులూ, పరిశోధకులూ ఇందులో సభ్యులు.

థాయ్, కంబోడియా సరిహద్దు

త్వరలో తెరువబడే అవకాశం

బాంకాక్, ఫిబ్రవరి 9

ఫిబ్రవరి 20 నాటికి తిరిగి దౌత్య సంబంధాలు నెలకొల్పు కోవాలని ఉభయ దేశాల మధ్య జరిగిన నిర్ణయాన్ని పురస్కరించుకొని థాయ్-కంబోడియా సరిహద్దును తిరిగి తెరిచే విషయంపై త్వరలో ఒక ప్రకటన చేయ వచ్చునని భావించబడుతున్నది. థాయ్-కంబోడియా సరిహద్దులో గత యేడాదిజరిగిన సంఘర్షణ పురస్కరించుకొని ఆ ప్రాంతంలో అప్పటి నుంచి ప్రకటించబడిన అత్యవసర పరిస్థితిని కూడా థాయ్‌లాండ్ తొలగించ వచ్చునని భావించ బడుతున్నది.

ఎగువ సభ సభ్యులు శ్రీ ఆర్. జి. రంగారావు నాయుడుగారి కాలధర్మం

హైదరాబాదు, ఫిబ్రవరి 10

విద్యాశాఖలో డిప్యూటీ డైరెక్టర్‌గా వ్యవహరించి, పదవీ విరమణచేసి, ప్రస్తుతం ఎగువసభ సభ్యులుగా ఉంటున్న శ్రీ ఆర్.జి. రంగారావునాయుడుగారు నిన్నటిరోజున ఇక్కడ కాలధర్మం చెందారు.

ఆంధ్రలో జరిగే ఎస్. ఎస్. ఎల్. సి పరీక్షలో ఉత్తీర్ణులయే విద్యార్థుల శాతం తక్కువగా ఉండటానికిగల కారణాలను పరిశీలించే నిమిత్తం ప్రభుత్వం నియమించిన సంఘంలో శ్రీ రావుగారు సభ్యులుగా కొంతకాలం వ్యవహరించారు.

ఆంధ్ర, హైదరాబాద్‌లలోని కేంద్ర సహకార భూమి తనఖా బ్యాంకుల లీనీకరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 10

హైదరాబాద్ కేంద్రసహకారభూమి తనఖా బ్యాంకుతో ఆంధ్ర సహకార భూమి తనఖా బ్యాంకును లీనంచేసి పునర్నిర్మించటానికి సంబంధించిన బిల్లు అసాధారణ గెజెట్‌లో నేడు ప్రకటింపబడినది.

హైదరాబాద్‌ను మూడు భాగాలుగా విడదీసినప్పుడు హైదరాబాద్ కేంద్ర సహకార భూమి తనఖా బ్యాంక్ నెలకొల్పబడటం జరిగింది

ఆంధ్ర సహకార భూమి తనఖా బ్యాంక్ ఆంధ్రలోను, హైదరాబాద్ కేంద్ర సహకార భూమి తనఖా బ్యాంక్ తెలంగాణా ప్రాంతంలోను తమ తమ కార్యకలాపాలను ప్రస్తుతం జరుపుకుంటున్నవి.

ఆఖరి 2 రోజులు
పృథ్వీరాజ్ కపూర్
పృథ్వీ థియేటర్ వారు
చిత్రటాకీస్-సికిందరాబాద్
లో ప్రదర్శిస్తున్న నాటకాలు
కిసాన్
నేడు రాత్రి 9 గంటలకు
పఠాన్
12 వ తేదీన రాత్రి 9 గంటలకు
రేట్లు: రు. 10, 5, 3, 2, 1
18-2-59 నుంచి రమేష్‌టాకీస్
నిజామాబాద్‌లో

కుల్లూర్ పంపింగ్ పథకం

ముఖ్యమంత్రిచే ప్రారంభం

నెల్లూరు, ఫిబ్రవరి 10

ఇక్కడికి 45 మైళ్ళ దూరంలో ఉన్న కుల్లూరు పంపింగ్ పథకానికి ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు నిన్నటి రోజున ప్రారంభోత్సవం జరిపారు.

లక్ష రూపాయల వ్యయంతో తయారు చేయబడే పై పథకంవల్ల 600 ఎకరాల భూమి సాగుచేయ బడగలదని తెలుస్తున్నది.

సెంట్రల్ రైల్వే టెండరు నోటీసు

వోర్కనల్ రైల్వే కాలని కన్సెక్షన్స్ కంట్రాక్టుకై 1-4-1959 నుంచి మూడు సంవత్సరాల కాలానికి వీలువేసిన టెండర్లు సికిందరాబాద్‌లోని సెంట్రల్ రైల్వే డివిజనల్ సూపరింటెండెంట్ వారిచే స్వీకరించబడును.

టెండరు రు. 500/-(ఐదువందల రూపాయలు మాత్రమే) డిపాజిట్టుగా సికిందరాబాద్‌లో వున్న రైల్వే డివిజనల్ పేమాస్టర్ వారికి చెల్లించి సదరు రశీదును,ఆదాయపన్ను క్లియరెన్స్ సర్టిఫికేటును టెండరుతో జత చేసి పంపవలెను.

25-2-1959 న మధ్యాహ్నం 1 గంట వరకు టెండర్లు తీసుకొనబడి ఆదేరోజున మధ్యాహ్నం 3-00 గంటలకు తెరువబడును.

వివరాలను పైపు చేయబడిన టెండరు ఫారమును సికిందరాబాద్‌లోని డివిజనల్ సూపరింటెండెంట్ ఎక్కౌంట్స్ విభాగం నుంచి ఒక్కొక్క ఫారానికి ఒకరూపాయి చెల్లించి మామూలు రోజులలో పగలు 10 నుంచి 1 గంట మధ్యను, శనివారాలలో 10 నుంచి 11గంటల మధ్యన పొందవచ్చును.

12 వ దిగ్విజయ సంయుక్త వారం!

కైలాసం: నాకు డోకు వచ్చేట్టుంది. మీరు కాస్తా బయటికి వెళ్తారా?
నర్స్: డోంట్ వర్రి.
కైలాసం: ఒద్దండి! ఆగి పోయింది!!
నర్స్: దట్స్ గుడ్,మందు తీసుకోండి!
కైలా: ముందా? ఒద్దండి... నాకక్కరలేదు.
నర్స్: అలా వీల్లేదు..... బలవంతంగా పట్టిస్తాము.

అన్నపూర్ణా వారి
మాంగల్యబలం
నాగేశ్వరరావు,సావిత్రి, రేలంగి,సూర్యకాంతం,కుటుంబరావు
ప్యాలెస్ అజంతా రామా
హైదరాబాద్ సికిందరాబాద్ వరంగల్
ఆటల సమయాలు: 6-15, 9-30
(Trupix) — నవయుగ రిలీజ్ —

రేపు మధ్యాహ్నం 3-30 గంటలకు
బ్రహ్మాండమైన విడుదల!
అన్యాయంగా శిక్షింపబడిన తన తండ్రిని రక్షించడానికి అనేక అవస్థలు పడ్డ ఒక యువరునిగాథ...
కమ్మటి సంగీతంతో మైమరపించే అద్భుతమైన చిత్రం...
నవకేతన్ వారి
కాలాపాని
నటీనటులు: దేవానంద్, మధుబాల, నళినీజయవంత్, ఆగా, కిశోర్ సాహు, నజీర్ హుస్సేన్, ముక్రీ
దర్శకత్వం: రాజ్ ఖోస్లా
పాటలు: మజ్రూహ్
సంగీతం: ఎస్. డి. బర్మన్
— ఒకేసారి విడుదల —
రాయల్ హైదరాబాద్
లిబర్టీ హైదరాబాద్
(Trupix) — శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్ —

టెండరు నోటీసు

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం - పబ్లిక్‌వర్క్సు డిపార్టుమెంటు

ఈ దిగువ ఉదహరించిన పనికి, సీలు వేసిన టెండర్లు, ప్రభుత్వము వారిచే రిజిస్టరయిన ఎ, బి. తరగతి కంట్రాక్టర్లుగాని లేక మొదటితరగతి కంట్రాక్టర్లుగాని పంపవలయును.

వరుస నెం.	వివరములు	గుత్త పని యొక్క విలువ	ఎర్నెస్టు మనీ డిపాజిటు ధరావత్తు సొమ్ము చలాను ద్వారా వుండవలెను.	పూర్తి కావలసిన తేదీ	టెండర్లు చేరవలసిన ఆఖరు తేదీ
1.	ఆర్. డి. యస్. కెనాల్ డివిజన్ నెం. 2 పుప్పలలోని జలకల్ పరుకు ఆర్.సి.సి. అక్విడక్టు మెట్లు 30'x6.74' కలదు. తైను 2793.30 (53వ మైలు) వద్ద అడ్డముగా కట్టవలెను.	రు. 1,73,547/-	రు. 4,339/-	31-1-1960	17-2-1959

ముఖ్య విషయములు:- 1. పని లంపసుం గుత్త విధానముగా యివ్వబడును.
2. టెండరు ఫారములు, తదితర వివరములు, డివిజనల్ ఇంజనీరు, ఆర్.డి యస్. కెనాల్ డివిజన్ నం. 2, పుప్పలక్యాంపు ఆఫీసునందు ఫిబ్రవరి 20వ తారీఖు (1959 సం.) నుండి ఫిబ్రవరి 26వ తారీఖు వరకు ఆఫీసు సమయములలో యివ్వబడును.

(సం.) పి. యస్. రామకృష్ణరాజు
డివిజనల్ ఇంజనీరు, పి. డబ్ల్యు. డి. ఆర్. డి. యస్. కెనాల్ డివిజన్ నెం. 2, పుప్పల క్యాంపు